# హైదరాబాద్ పల్స్

జాతీయ తెలుగు దినపత్రిక

దేశం ముఖ్యం.... దేశ ప్రజల భద్రత ముఖ్యం.... మతం కాదు...

epaper.hyderabadpulsenews.in



విలేకరులు కావలెను

హైదరాబాద్ పల్స్

"ఎంతకైనా తెగిస్తాం... ప్రజల గొంతుకై నిలుస్తాం" అనే నినాదంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రారంభించిన హైదరాబాడ్ పల్స్ జాతీయ దినపత్రికకు తెలుగు రాష్ట్రాలలోని అన్ని మండల, నియోజకవర్గాల, జిల్లాల వ్యాప్తంగా విలేకరులు కావలెను. * సీనియర్లకు ప్రాధాన్యత కలదు.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్

- Dr. RAHUL KUMAR 9989834020

- K. Naveen Kumar 94406 53413

www.hyderabadpulse.com HyderabadPulse @hyderabad



సీఈఓ : కె నవీన్ కుమార్ | ఎడిటర్: డా. రాహుల్ కుమార్ | సంపుటి: 03 | సంచిక : 189 | పేజీలు : 08 | శనివారం | 18-07-2026 | వెల :4/-

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD, SANGAREDDY, WARANGAL, MANCHIRYAL, VIJAYWADA, GUNTUR, KURNOOL, TIRUPATI, KADAPA, BENGALURU, MUMBAI, CHENNAI, DELHI.


# ధరణి లావాదేవీలపై విచారణకు సిట్

**- కేబినెట్ నిర్ణయం**

**సచివాలయంలో సీఎం రేవంత్ అధ్యక్షతన కేబినెట్ భేటీ**

**ధరణి లావాదేవీలపై సమగ్ర విచారణ జరపాలని నిర్ణయం**

**పంచాయతీల ఆదాయం సొంత ఖాతాలోనే జమ చేయాలని నిర్ణయించిన కేబినెట్**







హైదరాబాద్ పల్స్,డెస్క్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో జరిగిన కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. మూడు గంటల పాటు సాగిన ఈ భేటీలో పలు అంశాలు చర్చకు వచ్చాయి. ధరణి లావాదేవీలపై సమగ్రవిచారణ జరపాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. వివిధ శాఖల అధికారులు, నిపుణులతో సిట్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. పంచాయతీల ఆదాయం సొంత ఖాతాలోనే జమ చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. మంత్రివర్గ సమావేశం అనంతరం నిర్ణయాలను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వివరించారు.

**ధరణి పోర్టల్ అవకతవకలపై సిట్**

భూముల రికార్డులు, భూ క్రయ విక్రయాలకు సంబంధించి ధరణి పోర్టల్ ద్వారా జరిగిన అక్రమాలు, అవకతవకలపై సమగ్ర విచారణకు ప్రత్యేక సిట్? ఏర్పాటుకు కేబినేట్ ఆమోదం తెలిపిందని మంత్రి పొంగులేటి తెలిపారు. 2020 అక్టోబర్ 29 నుంచి ధరణి పోర్టల్ అమల్లోకి వచ్చిందన్నారు. అప్పటి నుంచి రాష్ట్రంలో జరిగిన భూముల రిజిస్ట్రేషన్లు, రికార్డుల మార్పులు, వ్యవసాయ భూములు, అసైన్డ్ భూములు, ప్రభుత్వ భూముల బదలాయింపులు సహా జరిగిన అన్ని అనుమానాస్పద లావాదేవీలను లోతుగా పరిశీలించాలని మంత్రివర్గం నిర్ణయించిందని వివరించారు. ఇప్పటికే చేపట్టిన ఫోరెన్సిక్ ఆడిట్‌లో దాదాపు 10 వేలకుపైగా అనుమానాస్పద లావాదేవీలున్నట్లు ప్రభుత్వం గుర్తించిందని వివరించారు. అందుకే భూముల లావాదేవీలకు సంబంధించిన డిజిటల్ రికార్డులు, లాగిన్ వివరాలు, రికార్డుల్లో చేసిన మార్పులు, అధికారుల అనుమతులు, భూముల వర్గీకరణ మార్పులు, లబ్ధిదారుల వివరాలను సమగ్రంగా పరిశీలించాలని మంత్రివర్గం నిర్ణయించిందన్నారు. ధరణిలో పోర్టల్ తర్వాత కొన్ని మాడ్యుల్స్ మార్చి రైతులకు ఉపయోగంగా ఉండేలా తమ ప్రభుత్వం భూభారతి అమల్లోకి తెచ్చిందని పొంగులేటి తెలిపారు. ఇప్పటికీ ఆనాడు సాఫ్ట్ వేర్ రూపకల్పన చేసిన పోర్టల్ లో ఉన్న లోపాలతో అవకతవకలు వెలుగులోకి వస్తున్నాయని చెప్పారు. అందుకే ధరణి వ్యవహారంలో బాధ్యులు ఎంతటి వారైనా ఉపేక్షించకుండా కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. సిట్ వేసి బాధ్యులను గుర్తించాలని నిర్ణయించిందని వివరించారు.

**వర్షాభావ పరిస్థితులపై కేంద్రానికి లేఖరాయాలని నిర్ణయం**

రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులు, ఎల్?నినో ప్రభావంపై కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించిందని మంత్రి పొంగులేటి తెలిపారు. పంటల సాగు వ్యవసాయ అనుబంధ రంగాలపై ప్రభావం, తాగునీరు సాగునీటి ఇబ్బందులు, ఉపాధి కూలీల పరిస్థితులను సమగ్రంగా వివరిస్తూ కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయనున్నట్లు వెల్లడించారు. క్షేత్ర స్థాయిలో పరిస్థితులను అంచనా వేసేందుకు ప్రత్యేక బృందాన్ని రాష్ట్రానికి పంపించాలని, ఎల్‌నినో కంటింజెన్సీ ప్రణాళికల అమలుకు అవసరమైన ఆర్థిక సహాయం అందించాలని కేంద్రానికి విజ్ఞప్తి చేసిందని చెప్పారు.

**తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు**

యువ సంగ్రామ సభ'కు

# గ్రీన్ సిగ్నల్

**బీఆర్ఎస్ 'యువ సంగ్రామ సభ'కు షరతులతో హైకోర్టు గ్రీన్ సిగ్నల్**

**నేటి బీఆర్ఎస్ 'యువ సంగ్రామ సభ'కు హైకోర్టు అనుమతి**

**శనివారం సరూర్‌నగర్ స్టేడియంలో భారీ బహిరంగ సభ**

**పోలీసులు అనుమతి నిరాకరించడంతో కోర్టును ఆశ్రయించిన బీఆర్ఎస్**

**శాంతిభద్రతలకు విఘాతం కలిగించకుండా నిర్వహించుకోవాలని స్పష్టమైన షరతులు**

**ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించనున్న కేటీఆర్**





హైదరాబాద్ పల్స్,డెస్క్

భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) శనివారం హైదరాబాద్‌లో నిర్వహించ తలపెట్టిన 'యువ సంగ్రామ సభ'కు తెలంగాణ హైకోర్టు షరతులతో కూడిన అనుమతి మంజూరు చేసింది. సరూర్‌నగర్ స్టేడియంలో జరగనున్న ఈ సభకు పోలీసులు అనుమతి నిరాకరించడంతో, బీఆర్ఎస్ శు

## వైసీపీ ప్రభుత్వం చేసిందే ఇప్పుడు కూటమి ప్రభుత్వం చేస్తోంది: షర్మిల

2

## త్వరలోనే ఫడ్నవీస్ సీఎం పదవికి రాజీనామా చేస్తారు: సంజయ్ రౌత్



**త్వరలోనే మోదీ కేబినెట్ విస్తరణ జరిగే అవకాశం ఉందన్న సంజయ్ రౌత్**

**ఫడ్నవీస్‌కు కేంద్ర మంత్రివర్గంలో కీలక బాధ్యతలు ఇస్తారని జోస్యం**

**మహారాష్ట్రకు బీజేపీకి చెందిన మరోనేత సీఎం అవుతారని వ్యాఖ్య**

# హైదరాబాద్ ను చూస్తే అసూయ కలుగుతుంది

**హైదరాబాద్‌ను చూసిన ప్రతిసారి అసూయ కలుగుతుంది...**


**అదే నాలో కసిని పెంచింది: మంగళగిరిలో మంత్రి నారా లోకేశ్**

**మంగళగిరిలో రైల్వే స్టేషన్ ప్రారంభోత్సవంలో మంత్రి నారా లోకేశ్ ప్రసంగం**

**91 వేల మెజారిటీతో గెలిపించిన ప్రజల రుణం తీర్చుకుంటానని భావోద్వేగ ప్రసంగం**

**డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే రాష్ట్ర సమగ్రాభివృద్ధి సాధ్యమని స్పష్టీకరణ**

**అమరావతిని ప్రపంచస్థాయి నగరంగా నిర్మిస్తామని, పెట్టుబడులు ఆకర్షిస్తామని హామీ**



హైదరాబాద్ పల్స్,డెస్క్

"హైదరాబాద్‌ను చూసిన ప్రతిసారీ నాకు అసూయ కలుగుతుంది. అక్కడి విమానాశ్రయం, రైల్వే స్టేషన్లు, ఐటీ టవర్లు చూసినప్పుడు కలిగే ఆ అసూయే.. నాలో కసిని పెంచింది. ఆంధ్రప్రదేశ్‌ను దక్షిణ భారతదేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దగలమన్న నమ్మకాన్ని ఇచ్చింది" అని రాష్ట్ర ఐటీ, మానవ

# వారు జిన్నా ఆరాధకులు

**యూపీలో ప్రతిపక్షాల లక్ష్యం అరాచకమే.. వారు జిన్నా ఆరాధకులు: సీఎం యోగి ఆదిత్యనాథ్**

**ప్రతిపక్ష కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీలు జిన్నా ఆరాధకులంటూ సీఎం యోగి తీవ్ర వ్యాఖ్యలు**

**షామ్లీలో రూ.581 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**2017కు ముందు షామ్లీ ఉగ్రవాదానికి, వలసలకు కేంద్రంగా ఉండేదని విమర్శ**

**డబుల్ ఇంజిన్ ప్రభుత్వంతో యూపీ స్వరూపమే మారిపోయిందని వ్యాఖ్య**

**చెరకు రైతులకు మెరుగైన ధర, చెల్లింపులు అందుతున్నాయని వెల్లడి**



హైదరాబాద్ పల్స్,డెస్క్

ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ప్రతిపక్షాలైన కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆ పార్టీలను 'జిన్నా ఆరాధకులు' అంటూ ఘాటుగా విమర్శించారు. వారికి అవకాశం దొరికినప్పుడల్లా కులం, ప్రాంతం పేరుతో సమాజాన్ని విభజించేందుకు ప్రయత్నిస్తారని ఆయన ఆరోపించారు. అరాచకాన్ని వ్యాప్తి చేయడం, మహిళలు, వ్యాపారుల భద్రతను

ఉద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం

# సరికొత్త హెల్త్ స్కీమ్

**తెలంగాణలో న్యూ ఎంప్లాయిస్ ర హెల్త్ స్కీమ్ ప్రారంభం**

**ఉద్యోగులు, పెన్షనర్లు సహా 17.88 లక్షల మందికి లబ్ధి**

**రాష్ట్రంలోని 1000కి పైగా ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో నగదురహిత వైద్యం**

**డిజిటల్ హెల్త్ కార్డుల ద్వారా సేవలు..**

**(ఎన్ఈహెచ్ఎస్) వెబ్ పోర్టల్ ఆవిష్కరణ**

**ఉద్యోగుల వాటాకు సమానంగా ప్రభుత్వ వాటా.. ప్రత్యేక ట్రస్ట్ ద్వారా నిధుల నిర్వహణ**

2

హైదరాబాద్ పల్స్,డెస్క్

తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు చిరకాలంగా నిరీక్షిస్తున్న 'న్యూ ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్' (ఎన్ఈహెచ్ఎస్) శుక్రవారం లాంఛనంగా ప్రారంభమైంది. హైదరాబాద్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఈ పథకానికి

గత విధ్వంసం నుంచి ఏపీని

**నరసరావుపేటలో సీఎం చంద్రబాబు**

# కేంద్రమే నిలబెట్టింది

**◆గత పాలన విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని కేంద్రమే ఆదుకుందని సీఎం చంద్రబాబు వ్యాఖ్య**

**◆నరసరావుపేటలో కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌తో కలిసి రుణాల పంపిణీ**

**◆వివిధ వర్గాల లబ్ధిదారులకు రూ.3,216 కోట్ల రుణాలు అందజేత**

**◆కేంద్ర సహకారంతో రాష్ట్రంలోని అధిక వడ్డీ అప్పుల రీషెడ్యూల్ చేశామన్న సీఎం**

**◆2047 నాటికి ఏపీని హెల్తీ, వెల్తీ, హ్యాపీ సొసైటీగా తీర్చిదిద్దుతామని వెల్లడి**



హైదరాబాద్ పల్స్,డెస్క్

గత ఐదేళ్ల పాలనలో జరిగిన విధ్వంసం నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని కేంద్ర ప్రభుత్వమే నిలబెట్టిందని, ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్రం అందించిన సహకారంతోనే రాష్ట్రం తిరిగి గాడిన పడుతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. పల్నాడు జిల్లా నరసరావుపేటలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో కలిసి ఆయన 'క్రెడిట్ అవుట్ రీచ్' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ

# యువ సంగ్రామ సభ'కు గ్రీన్ సిగ్నల్

మొదటి పేజీ రువాయి

క్రవారం హైకోర్టును ఆశ్రయించింది. లంచ్ మోషన్ పిటిషన్‌పై విచారణ చేపట్టిన న్యాయస్థానం, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా సభ నిర్వహించాలని స్పష్టం చేస్తూ అనుమతించింది. ఎన్నికల సమయంలో యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఈ సభను నిర్వహిస్తోంది. ముఖ్యంగా ప్రియాంక గాంధీ ప్రకటించిన 'యూత్ డిక్లరేషన్' అమలు, నిరుద్యోగ సమస్య, ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో జాప్యం వంటి అంశాలను ఈ సభ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని పార్టీ లక్ష్యంగా పెట్టుకుంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈ సభలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించనున్నారు. కోర్టులో విచారణ సందర్భంగా, ఇంటెలిజెన్స్ నివేదికల ప్రకారం శాంతిభద్రతల సమస్యలు తలెత్తవచ్చని, పార్కింగ్ సౌకర్యం కూడా సరిగా లేదని ప్రభుత్వ న్యాయవాది కోర్టుకు తెలిపారు. దీనిపై స్పందించిన న్యాయస్థానం, 17 రోజుల క్రితమే దరఖాస్తు చేసుకున్నా ఎందుకు నిర్ణయం తీసుకోలేదని అధికారులను ప్రశ్నించింది. చివరికు, రోడ్లను దిగ్బంధించడం లేదా రెచ్చగొట్టే చర్యలకు పాల్పడకుండా సభను శాంతియుతంగా నిర్వహించాలని బీఆర్ఎస్‌కు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.

# వారు జిన్నా ఆరాధకులు

మొదటి పేజీ రువాయి

బలహీనపరచడమే వారి ఏకైక లక్ష్యమని సీఎం యోగి దుయ్యబట్టారు. షామ్లీ జిల్లాలో రూ.581 కోట్ల విలువైన 89 అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసిన సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా 2017కు ముందు, ఆ తర్వాత పరిస్థితులను పోల్చి చూస్తూ సీఎం యోగి మాట్లాడారు. ఒకప్పుడు షామ్లీ జిల్లా ఉగ్రవాదానికి, సామూహిక వలసలకు, గూండాయిజానికి కేంద్రంగా ఉండేదని, కానీ నేడు తమ ప్రభుత్వం హయాంలో అభివృద్ధికి చిరునామాగా మారిందని ఆయన అన్నారు."2017కు ముందు ఇక్కడ అభివృద్ధి పనులు పూర్తిగా నిలిచిపోయాయి. విద్యుత్, భద్రత, వైద్యం వంటి కనీస సౌకర్యాలు దయనీయంగా ఉండేవి. గూండాలు, పోకిరీలు వీధుల్లో బహిరంగంగా తిరిగేవారు. ఆడపిల్లలు ఇళ్ల నుంచి బయటకు రావాలంటే భయపడే పరిస్థితి. రైతులు ఆత్మహత్యలు చేసుకునే దుస్థితి నెలకొని ఉండేది. కానీ డబుల్ ఇంజిన్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అవన్నీ గత చరిత్రగా మిగిలిపోయాయి. యూపీ ముఖచిత్రం, తలరాత పూర్తిగా మారిపోయింది" అని యోగి వివరించారు. ఢిల్లీ-డెహ్రాడూన్, షామ్లీ-అంబాలా, ప్రతిపాదిత షామ్లీ-గోరఖ్‌పూర్ ఎక్స్‌ప్రెస్‌వేల నిర్మాణంతో భవిష్యత్తులో ఈ జిల్లా పశ్చిమ ఉత్తరప్రదేశ్‌తో పాటు ఎన్‌సీఆర్‌లో కీలకమైన అభివృద్ధి కేంద్రంగా మారుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. గత దశాబ్ద కాలంలో యూపీలో జరిగిన పరివర్తన గురించి మాట్లాడుతూ.. ప్రస్తుతం చెరకు, చక్కెర, ఇథనాల్ ఉత్పత్తిలో దేశంలోనే ఉత్తరప్రదేశ్ అగ్రస్థానంలో ఉందని తెలిపారు. 2017లో రాష్ట్రంలోని చక్కెర మిల్లులు తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయాయని, కానీ బీజేపీ ప్రభుత్వం వాటిని విజయవంతంగా గట్టెక్కించిందని యోగి గుర్తుచేశారు. ప్రస్తుతం 122 చక్కెర మిల్లులు పనిచేస్తున్నాయని, చెరకు రైతులకు క్వింటాల్‌కు రూ.400 ధర అందుతోందని, చెల్లింపుల వ్యవస్థ కూడా గతంతో పోలిస్తే ఎంతో మెరుగుపడిందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా 1857 సిపాయిల తిరుగుబాటులో షామ్లీ, కైరానాల చారిత్రక పాత్రను, భారత శాస్త్రీయ సంగీతానికి ఈ ప్రాంతం అందించిన సేవలను సీఎం యోగి స్మరించుకున్నారు.

## ఉద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం

# సరికొత్త హెల్త్ స్కీమ్

మొదటి పేజీ రువాయి

శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎంప్లాయిస్ హెల్త్ కేర్ ట్రస్ట్ (ఎన్ఈహెచ్ఎస్) అధికారిక పత్రాలతో పాటు, (ఎన్ఈహెచ్ఎస్) వెబ్ పోర్టల్, డిజిటల్ హెల్త్ కార్డులను వారు ఆవిష్కరించారు. ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 4.39 లక్షల మంది ఉద్యోగులు, 3.62 లక్షల మంది పెన్షనర్లు, వారి కుటుంబ సభ్యులతో కలిపి మొత్తం 17.88 లక్షల మందికి లబ్ధి చేకూరనుంది. వీరికి 114 ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు అపోలో, యశోద, కిమ్స్, కేర్, స్టార్ వంటి 886 ప్రముఖ కార్పొరేట్, ప్రైవేటు ఆసుపత్రుల్లో నగదురహిత (క్యాష్‌లెస్) వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి. సెంట్రల్ గవర్నమెంట్ హెల్త్ స్కీమ్ (సీజీహెచ్ఎస్) ధరలకు అనుగుణంగా 1,816 రకాల మెడికల్, సర్జికల్ ప్యాకేజీలను ఈ పథకంలో పొందుపరిచారు. పథకం నిర్వహణ కోసం ఉద్యోగులు, పెన్షనర్లు తమ ప్రాథమిక వేతనం లేదా పెన్షన్‌లో 1.5 శాతం వాటాను విరాళంగా అందజేస్తారు. అంతే మొత్తాన్ని ప్రభుత్వం కూడా తన వంతుగా జమ చేస్తుంది. నిధుల నిర్వహణలో పూర్తి పారదర్శకతను పాటిస్తూ ప్రభుత్వ, ఉద్యోగ, పెన్షనర్ల సంఘాల ప్రతినిధులతో కూడిన ఒక ప్రత్యేక ట్రస్ట్ (ఈహెచ్‌సీటీ) ఏర్పాటు చేశారు. లబ్ధిదారులు (ఎన్ఈహెచ్ఎస్) పోర్టల్ ద్వారా తమ డిజిటల్ హెల్త్ కార్డులను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని అధికారులు తెలిపారు. గత ఆరోగ్య పథకంలోని లోపాలను అధిగమిస్తూ, ఉద్యోగ సంఘాల నుంచి అందిన సూచనల మేరకు ఈ సరికొత్త పథకాన్ని అత్యంత పకడ్బందీగా రూపొందించినట్లు మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు. జూలై మధ్య నాటికి ఈ నగదు రహిత సేవలు రాష్ట్రవ్యాప్తంగా పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తాయని అధికారులు వెల్లడించారు. ఈ పథకం ఉద్యోగులు, పెన్షనర్ల కుటుంబాలకు వైద్య ఖర్చుల భారం నుంచి భారీ ఊరటనిస్తుందని ప్రభుత్వం ఆశిస్తోంది.

# త్వరలోనే ఫడ్నవీస్ సీఎం పదవికి రాజీనామా చేస్తారు: సంజయ్ రౌత్

మొదటి పేజీ రువాయి

మహారాష్ట్ర రాజకీయాల్లో మరోసారి దుమారం రేపేలా శివసేన (ఉద్ధవ్ బాలాసాహెబ్ ఠాక్రే) వర్గం ఫైర్‌బ్రాండ్ ఎంపీ సంజయ్ రౌత్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ త్వరలోనే తన పదవికి రాజీనామా చేసి, ఢిల్లీ బాట పట్టబోతున్నారంటూ ఆయన జోస్యం చెప్పారు. రాబోయే ఒకటి లేదా రెండు నెలల్లో కేంద్రంలో మోదీ కేబినెట్ విస్తరణ జరిగే అవకాశం ఉందని, అదే జరిగితే మహారాష్ట్ర రాజకీయాల్లో పెను మార్పులు ఖాయమని సంజయ్ రౌత్ పేర్కొన్నారు. సీఎం ఫడ్నవీస్‌ను ఢిల్లీకి పిలిపించి కేంద్ర మంత్రివర్గంలో కీలక బాధ్యతలు అప్పగిస్తారని, ఆయన స్థానంలో బీజేపీకి చెందిన ఒక సీనియర్ నేతను మహారాష్ట్ర ముఖ్యమంత్రి పీఠంపై కూర్చోబెడతారని సంచలన వ్యాఖ్యలు చేశారు. శివసేన (ఖడీ) ప్రతిష్ఠాత్మకంగా చేపట్టబోతున్న 'రామ రక్షా ఆందోళన్' సన్నాహకాలను పర్యవేక్షించేందుకు నాగ్‌పూర్ వెళ్లిన సంజయ్ రౌత్.. అక్కడి నుంచే ఈ పొలిటికల్ బాంబ్ పేల్చారు.

# త్వరలోనే ఫడ్నవీస్ సీఎం పదవికి రాజీనామా చేస్తారు: సంజయ్ రౌత్

మొదటి పేజీ రువాయి

వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ శక్తిమంతమైన ప్రసంగం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం వర్చువల్ విధానంలో ప్రారంభించిన ఆధునిక హంగులతో కూడిన మంగళగిరి రైల్వే స్టేషన్ ప్రారంభోత్సవ సభలో లోకేశ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. తన ప్రసంగంలో అభివృద్ధి, రాజకీయాలు, వ్యక్తిగత ప్రస్థానాన్ని కలగలిపి, ప్రజల్లో నూతనోత్సాహం నింపారు. ప్రధాని మోదీ నాయకత్వంలో దేశంలో రైల్వే వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయని లోకేశ్ కొనియాడారు. "ఒకప్పుడు రైళ్లు సమయానికి వచ్చేవి కావు, బోగీలు శుభ్రంగా ఉండేవి కావు. కానీ నేడు వందే భారత్, బుల్లెట్ రైళ్లు, కవచ్ భద్రతా టెక్నాలజీ, 100 శాతం విద్యుదీకరణతో రైల్వే రంగం స్వరూపమే మారిపోయింది. దేశాభివృద్ధికి రైల్వేలే కీలకమని ప్రధాని మోదీ బలంగా విశ్వసిస్తున్నారు" అని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళగిరిలో మరిన్ని రైళ్లు ఆగేలా చర్యలు తీసుకోవాలని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్, కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌ను సభాముఖంగా కోరారు. అమరావతి అభివృద్ధిపై లోకేశ్ తన దార్శనికతను స్పష్టం చేశారు. "రాజధాని అమరావతికి రోడ్డు, రైలు, వాయు మార్గాల అనుసంధానం అత్యంత కీలకం. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ఈ మూడింటినీ అనుసంధానిస్తూ ఒక ఇంటిగ్రేటెడ్ లాజిస్టిక్స్ నెట్‌వర్క్‌ను రూపొందిస్తున్నారు. 2019-24 మధ్య ఆగిపోయిన అమరావతి పనులను ఇప్పుడు చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ గారు పరుగులు పెట్టిస్తున్నారు. అమరావతిని ఒక గ్లోబల్ సిటీగా మార్చడమే మా అందరి లక్ష్యం" అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కేంద్రంలో మోదీ, రాష్ట్రంలో చంద్రబాబు ఉన్న 'డబుల్ ఇంజన్ సర్కార్'తోనే ఇది సాధ్యమని ఆయన అన్నారు. దశాబ్దాల కల అయిన విశాఖ కేంద్రంగా సౌత్ కోస్ట్ రైల్వే జోన్‌ను ప్రధాని మోదీ ఆచరణలోకి తెచ్చారని గుర్తుచేశారు. ఈ సందర్భంగా మంగళగిరితో తనకున్న అనుబంధాన్ని, రాజకీయ ప్రయాణాన్ని లోకేశ్ భావోద్వేగంగా పంచుకున్నారు. "2019లో 5,300 ఓట్లతో ఓడిపోయినప్పుడు కుంగిపోలేదు. ఐదేళ్లు మీ మధ్యనే ఉన్నా, చెమటోడ్చి కష్టపడ్డా, మీ మనసు గెలుచుకున్నా. నేను ఏ మెజారిటీతో అయితే ఓడిపోయానో, దాని పక్కన ఒక సున్నా పెట్టి గెలిపించాలని కోరాను. మీరు నా మాట నిలబెట్టారు. ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే టాప్-3 మెజారిటీతో, 91 వేల ఓట్ల ఆధిక్యంతో నన్ను గెలిపించి శాసనసభకు పంపించారు. ఈ గెలుపు నాకు కొండంత బలాన్నిచ్చింది, నాపై బాధ్యతను పెంచింది" అని అన్నారు. ఈ మెజారిటీని చూపించే కేంద్ర, రాష్ట్ర మంత్రులపై ఒత్తిడి తెచ్చి నియోజకవర్గానికి పనులు చేయిస్తున్నానని తెలిపారు. ఎమ్మెల్యే, ఎంపీ కలిసి పనిచేస్తే ఒక ప్రాంతం ఎంత అద్భుతంగా అభివృద్ధి చెందుతుందో చెప్పడానికి మంగళగిరి ఒక ఉదాహరణ అని లోకేశ్ అన్నారు. ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్‌తో కలిసి పనిచేస్తూ లక్ష్మీ నరసింహ స్వామి గుడి అభివృద్ధికి, భూగర్భ డ్రైనేజీ వంటి పనులకు కేంద్రం నుంచి నిధులు సాధిస్తున్నామని వివరించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందికరంగా ఉన్నా, సంక్షేమం, అభివృద్ధిని జోడెద్దుల బండిలా ముందుకు తీసుకెళుతున్నామని తెలిపారు. రాయల్ ఎన్‌ఫీల్డ్, గూగుల్, అదానీ అంకా వంటి పెద్ద కంపెనీలు ఏపీ వైపు చూస్తున్నాయని, రాబోయే మూడేళ్లలో యువత ఉద్యోగాల కోసం పక్క రాష్ట్రాలకు వెళ్లాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. తనను గెలిపించిన ప్రజల కోసం అహర్నిశలు కష్టపడతానని, వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుతూ లోకేష్ తన ప్రసంగాన్ని ముగించారు.

## గత విధ్వంసం నుంచి ఏపీని

# కేంద్రమే నిలబెట్టింది

మొదటి పేజీ రువాయి

సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో చంద్రబాబు మాట్లాడుతూ.. కేంద్రం అందిస్తున్న చేయూత వల్లే రాష్ట్రం ఆర్థికంగా నిలదొక్కుకోగలుగుతోందని అన్నారు. అమరావతి, పోలవరం ప్రాజెక్టులతో పాటు విశాఖ స్టీల్ ప్లాంట్ విషయంలోనూ కేంద్రం రాష్ట్రానికి అండగా నిలిచిందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వ పథకాల కింద 1,03,246 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ రూ.3,216 కోట్ల రుణాలను పంపిణీ చేశారు. అనంతరం బాలికలకు సైకిళ్లను అందజేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల అంతిమ లక్ష్యం ప్రజల జీవన ప్రమాణాలు పెంచడమేనని అన్నారు. ఒకప్పుడు రుణాల కోసం బ్యాంకుల చుట్టూ తిరగాల్సి వచ్చేదని, ఇప్పుడు బ్యాంకులే ప్రజల వద్దకు వచ్చి రుణాలు ఇవ్వడం శుభపరిణామమని పేర్కొన్నారు. ఈ రుణమేళా ద్వారా వ్యవసాయ రంగానికి రూ.2,363 కోట్లు, ఎంఎస్ఎంఈలకు రూ.325 కోట్లు, గృహ, విద్య, ఇతర రంగాలకు రూ.624 కోట్లు అందించినట్లు వివరించారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నాయకత్వ పటిమను చంద్రబాబు ప్రత్యేకంగా ప్రశంసించారు. దేశంలో మొండి బకాయిలపై కఠినంగా వ్యవహరించి, డిజిటల్ బ్యాంకింగ్ విప్లవాన్ని తీసుకొచ్చిన ఘనత ఆమెకే దక్కుతుందన్నారు. జీఎస్టీ విధానంలో మార్పులు చేసి ప్రభుత్వ ఆదాయాన్ని పెంచారని కొనియాడారు. గత ప్రభుత్వ హయాంలో చేసిన అధిక వడ్డీ అప్పులను కేంద్రం సహకారంతో రీషెడ్యూల్ చేశామని, దీని ద్వారా రాష్ట్రానికి రూ.1,538 కోట్ల మేర ఆదా అయిందని తెలిపారు. రాయలసీమను హార్టికల్చర్ హబ్?గా మార్చేందుకు కేంద్రం రూ.40 వేల కోట్ల సహకారం అందిస్తోందని, ప్రైవేటు పెట్టుబడులతో ఈ ప్రాంతాన్ని ఉద్యానవన కేంద్రంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలోని డ్వాక్రా మహిళలు పొదుపులో, రుణాల చెల్లింపులో దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నారని, వారిని వ్యాపారవేత్తలుగా మార్చేందుకు 'వన్ ఫ్యామిలీ, వన్ ఎంట్రప్రెన్యూర్' కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. 2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను హెల్తీ, వెల్తీ, హ్యాపీ సొసైటీగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని చంద్రబాబు పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, పలువురు బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ధరణి లావాదేవీలపై విచారణకు సిట్

మొదటి పేజీ రువాయి

ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో దాదాపు 40 శాతం వర్షపాతం లోటు ఉందని మంత్రి పొంగులేటి అన్నారు. తాగునీరు, సాగునీరు, వ్యవసాయం, విద్యుత్ సరఫరాపై వెంటనే ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆదేశించారన్నారు. రానున్న రోజుల్లో పరిస్థితులు మరింత ఇబ్బందికరంగా మారే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరికలు ఉన్నందున, అన్ని శాఖలు ముందస్తు చర్యలకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారని చెప్పారు. రాష్ట్రంలో ఎక్కడా తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని, తగిన చర్యలు తీసుకోవాలని, ప్రజలు చేసే ఫిర్యాదులకు వెంటనే స్పందించాలని మంత్రివర్గం నిర్ణయించిందని తెలిపారు. ఎక్కువ నీరు అవసరమయ్యే పంటల సాగును రైతులు నివారించి, తక్కువ నీటితో సాగయ్యే ఆరుతడి పంటలను సాగు చేయాలని రైతులకు కేబినేట్ విజ్ఞప్తి చేసింది.

ఎల్?నినో ప్రభావంపై అవగాహన సదస్సులు

ఎల్‌నినో ప్రభావంపై రాష్ట్రవ్యాప్తంగా అవగాహన సదస్సులు, సమావేశాలు నిర్వహించాలని మంత్రివర్గం నిర్ణయించింది. ప్రస్తుతం నెలకొన్న వర్షాభావ పరిస్థితులు, అందుబాటులో ఉన్న నీటి వనరులు, రైతులు పాటించాల్సిన జాగ్రత్తలను ప్రజలకు విస్తృతంగా తెలియజేయాలని సూచించింది. రాష్ట్ర ప్రణాళిక మండలి వైస్ ఛైర్మన్ చిన్నారెడ్డి సారథ్యంలో వ్యవసాయ నిపుణులు, శాస్త్రవేత్తలతో వ్యవసాయ రంగంపై ఎల్నినో ప్రభావంపై ప్రత్యేక నివేదిక రూపొందించాలని మంత్రివర్గం సూచించింది.

అన్ని జిల్లాల్లో క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులు, వెంటనే చేపట్టాల్సిన చర్యలను తెలుసుకునేందుకు అత్యవసర సమీక్ష సమావేశాలు నిర్వహించాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఈ నెల 20వ తేదీ సోమవారం ఉమ్మడి జిల్లాల వారీగా జిల్లా మంత్రుల ఆధ్వర్యంలో అక్కడి ప్రజా ప్రతినిధులు, అధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించింది. ప్రతి జిల్లా ఇన్ ఛార్జీ మంత్రితో పాటు ఒక్కో సీనియర్ ఐఏఎస్ అధికారికి ఈ బాధ్యతలు అప్పగించాలని నిర్ణయించారు. ఈ ప్రకృతి గండం నుంచి గట్టెక్కేందుకు అన్ని శాఖలు సన్నద్ధంగా ఉండాలని, ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తూ, సమన్వయంతో పనిచేసి వర్షాభావ సంక్షోభాన్ని అధిగమించాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది.

మరిన్ని కీలక నిర్ణయాలు ఇవే :

-టెండర్ల ప్రక్రియ కోసం ప్రత్యేక చట్టం చేయాలని కేబినెట్ నిర్ణయం

-అన్ని శాఖల్లో టెండర్ల ప్రక్రియ ఒకే తీరుగా ఉండేలా చట్టం తేవాలని నిర్ణయం

-పంచాయతీల సొంత ఆదాయాన్ని గ్రామ పంచాయతీ ఖాతాలోనే జమ చేయాలని కేబినెట్ నిర్ణయం

-మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో ట్రాన్స్ జెండర్లను కో-ఆప్షన్ సభ్యులుగా నియమించాలని నిర్ణయం

-ఇందుకోసం మున్సిపాలిటీస్ చట్టం-2019ను సవరించే ప్రతిపాదనకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది

శంషాబాద్ సమీపంలో రైల్ హబ్ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది.

-హైదరాబాద్-పుణె-ముంబైకి ఒక రూట్, హైదరాబాద్-బెంగుళూరు మరో రూట్, హైదరాబాద్-అమరావతి-తిరుపతి-చెన్నై మరో రూట్ బుల్లెట్ రైళ్లకు కేంద్రం ఇప్పటికే గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

-ముక్తేశ్వర్ ఎత్తిపోతల పథకం (చిన్న కాళేశ్వరం) పూర్తి చేసేందుకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. గోదావరి నదిపై కన్నెపల్లి నుంచి 4.50 టీఎంసీల నీటిని ఎత్తిపోసి మంథని నియోజకవర్గంలో 45 వేల ఎకరాలకు సాగునీటిని అందించేందుకు ఈ పథకం పూర్తి చేయాలని మంత్రివర్గం నిర్ణయిచింది. ఇప్పటికే పూర్తయిన పనులను అంచనా వేసుకొని, ప్రాజెక్టు పూర్తి చేసేందుకు చేపట్టాల్సిన పనులకు ఆమోదం తెలిపింది.

# వైసీపీ ప్రభుత్వం చేసిందే ఇప్పుడు కూటమి ప్రభుత్వం చేస్తోంది: షర్మిల

మొదటి పేజీ రువాయి

కూటమి ప్రభుత్వంపై ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల తీవ్ర విమర్శలు గుప్పించారు. "తల్లికి వందనానికి పంగనామం-బిడ్డలకు ఎగనామం" ఇదే కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ హామీ అంటూ ఆమె విమర్శించారు. అంతేకాదు గత ముఖ్యమంత్రి జగన్‌కి వారసుడు నేటి సీఎం చంద్రబాబు అంటూ ఆమె ఎద్దేవా చేశారు. గత వైసీపీ మోసాలను తు.చ తప్పకుండా పాటించడం కూటమి ప్రభుత్వ విధానమైందని మండిపడ్డారు. అమ్మఒడి పేరుతో ఒక్క బిడ్డకే ఇచ్చి వైసీపీ ప్రభుత్వం తల్లులను పచ్చిమోసం చేసిందని వ్యాఖ్యానించారు. "నీకు 15, నీకు 15, ఎంతమంది ఉంటే అన్ని 15 వేలు అని చెప్పిన చంద్రబాబు... ఇప్పుడు చంద్రబాబు తల్లులను నయవంచన చేస్తున్నారని షర్మిల ఆరోపించారు. కోతల రాయుడు కోతలంటూ జగన్ ను ఎద్దేవా చేసిన చంద్రబాబే మళ్లీ కోతలకు బ్రాండ్ అంబాసిడర్ అయ్యారని విమర్శించారు. తల్లికి వందనంపై నిజంగా చంద్రబాబుకు చిత్తశుద్ధి ఉంటే 87 లక్షల మంది బిడ్డలకి ఇవ్వాల్నారు. కోతలు పెట్టకుండా ప్రతి బిడ్డకు 15 వేలు జమ చేయాలన్నారు. కొర్రీలు పెట్టకుండా మిగతా 20 లక్షల మంది బిడ్డలకు పథకాన్ని అందజేయాలని డిమాండ్ చేశారు. గత వైసీపీ పాలనలో అమ్మఒడి పథకం కింద ఒక్కబిడ్డకే ఇచ్చి తల్లులను మోసం చేశారని... ఇప్పుడు కూటమి ప్రభుత్వం కూడా అదే మార్గం అనుసరిస్తోందని షర్మిల ఆరోపించారు. తల్లికి వందనం పథకం కేవలం ఎన్నికల ముందు ఇచ్చిన హామీగా మిగిలిపోయిందని విమర్శించారు.

# ఓటరు నమోదు "ఎస్.ఐ.ఆర్" ప్రక్రియ వేగవంతం చెయ్యాలి : తెలంగాణ సి.ఈ.ఓ

**తెలంగాణ రాష్ట్ర సీఈఓ పటాన్చెరులో పర్యటన.**

**పటాన్ చెరు, హైదరాబాద్ పల్స్ న్యూస్, జులై 17 :** సంగారెడ్డి జిల్లా కలెక్టర్, ఈ ఆర్ ఓ, తహసీల్దార్లు, స్థానిక అధికారులు సమక్షంలో పోలింగ్ బూత్‌లపై సమగ్ర పరిశీలన; బి ఎల్ ఓ లు, సూపర్వైజర్లు పనితీరుపై ప్రశంస, పటాన్చెరు: గౌరవ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ), తెలంగాణ, శుక్రవారం నాడు పటాన్చెరు నియోజకవర్గ పర్యటనను నిర్వహించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, స్థానిక సంస్థల అధికారి, సంగారెడ్డి – పటాన్చెరు నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి (ఈ.ఆర్.ఓ) మరియు తహసీల్దార్, అమీన్పూర్ డిప్యూటీ కమిషనర్, సిఎంసీ అమీన్పూర్, పటాన్చెరు, డి ఎల్ ఎం టి అమరేందర్ రెడ్డి సీఈఓ తో కలిసి పాల్గొన్నారు. సీఈఓ పర్యటనలో అమీన్పూర్ ఏరియాలోని సుల్తాన్పూర్, ఐలాపూర్ గ్రామాల్లోని పోలింగ్ బూత్‌లను పరిశీలించి, పటాన్చెరుకు సంబంధించిన పాత జిహెచ్ఎంసి ప్రాంతం, పోస్ట్ ఆఫీస్ సమీప భగత్ నగర్ గల్లి పోలింగ్ బూత్ మరియు ముత్తంగి గ్రామంలోని ఒక పోలింగ్ బూత్‌ను పరిశీలించారు. బూత్‌ల భవన నిర్మాణం, సరఫరా సామగ్రి, సురక్షా ఏర్పాటు మరియు సామాన్య ఓట్లసదుపాయం సమీక్షణకు ముఖ్యంగా ప్రాధాన్యమివ్వబడింది. పరిశీలన అనంతరం సీఈఓ కార్యాలయానికి చేరుకుని ఏఈఆర్ వో లకు సమీక్ష సమావేశము నిర్వహించారు. సమావేశంలో ఇటీవలి



వ్యాక్సినేషన్ తేదీ వలన పెంచిన గడువును దృష్టిలో ఉంచుకొని సార్ (శిక్షేత్రత, ఇన్‌క్వైరీ రిజిస్టర్స్) ప్రక్రియను వేగవంతం చేసి, గడువులోపు పూర్తి చేయాలని స్పష్టంగా ఆదేశించారు. అంతేకాకుండా, బి ఎన్ ఓ లు, సూపర్వైజర్లు మరియు స్థానిక సహాయ ఓటరు నమోదు అధికారులు మరియు ఓటరు నమోదు అధికారి గార్ల పనితీరును స్థల పరిశీలన ద్వారా గౌరవించారు మరియు తాము చూపిస్తున్న సమగ్ర కృషిని కొనసాగించాలని సూచించారు. సీఈఓ సమావేశంలో సూచించిన.

**ముఖ్యాంశాలు:**
ఎస్.ఐ.ఆర్ ప్రక్రియలో అనవసర ఆలస్యం లేకుండా చర్యలు తీసుకోవాలి. పోతున్న లేదా మారిన వివరాలపై వేగవంతమైన సరిదిద్దుదల అవసరం. బూత్ స్థాయిలో సరిపడే సామగ్రి, సురక్షా ఏర్పాట్లు తీర్చిదిద్దాలి. బి ఎల్ ఓ లు, సూపర్వైజర్లు మంచి పనితీరు చూపటానికి మరింత ప్రోత్సాహం కల్పించాలి.



ప్రజా ఆందోళనలను తక్షణమే పరిష్కరించాల్సిన బాధ్యతలుంటాయని హెచ్చరించారు.

**జిల్లా కలెక్టర్ మరియు స్థానిక బాధ్యుల స్పందన:**
జిల్లా కలెక్టర్ మరియు ఇతర అధికారులు సీఈఓ సూచనలను అమలులోకి తేవడానికి సన్నద్ధతను వ్యక్తం చేశారు. వర్గాలచే చేపట్టిన పనితీరుపై సానుకూల వ్యాఖ్యలు వ్యక్తంగా చేసిన సీఈఓ, ఆ చర్యలు ఉద్యమంతో కొనసాగితే మంచి ఫలితాలు వచ్చే అవకాశమే ఉన్నట్లు వ్యాఖ్యానించారు. పరిపా: స్థానిక సంస్థలు, ఎన్నికల అధికారుల సమన్వయంతో సార్ ప్రక్రియను సమయానికి పూర్తి చేయడం ద్వారా ఎన్నికల యంత్రాంగాన్ని మరింత పారదర్శకతతో నిర్వహించేందుకు లక్ష్యంగా ఉందని అధికారులు తెలిపారు. పార్టీ లేదా ప్రజాప్రతినిధుల అవసరాలపైనే కాకుండా పురోగతి, భద్రత మరియు లాజిస్టిక్స్ అన్ని అంశాల్లో సక్రమ చర్యలు తీసుకోవడంపై దృష్టి సారించనున్నారు.

# సంగారెడ్డి జిల్లా, కంది సెంట్రల్ జైలును సందర్శించిన జిల్లా ఎస్పీ

**జైలు సూపరింటెండెంట్‌తో కలిసి జైలు భద్రతా ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించిన జిల్లా ఎస్పీ.**

**ఖైదీల కదలికలు, భద్రతా వ్యవస్థలు, నిఘా చర్యలను ఎప్పటికప్పుడు పటిష్టంగా నిర్వహించాలని సూచన.**

**జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్.**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 17, సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:**
సంగారెడ్డి జిల్లా, కంది గ్రామంలోని సెంట్రల్ జైలును జిల్లా పోలీసు ఎస్పీ పరితోష్ పంకజ్ సందర్శించి, జైలు సూపరింటెండెంట్ సంజయ్ రాయ్ తో కలిసి జైలు భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా జైలు ఆవరణ, ప్రధాన ప్రవేశ ద్వారాలు, సీసీ కెమెరాల పనితీరు, భద్రతా సిబ్బంది విధులు తదితర భద్రత అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, జైలులోని ఖైదీల ప్రవర్తనను నిరంతరం పర్యవేక్షిస్తూ అనుమానాస్పద కదలికలు గమనించిన వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. నిషేధిత, హానికరమైన వస్తువులు జైలు లోపలికి రాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. జైలులో భద్రతను మరింత పటిష్టం చేయడానికి ఆకస్మిక తనిఖీలను తరచూ నిర్వహించాలని, సందర్శకుల తనిఖీలను అత్యంత కట్టుదిట్టంగా చేపట్టి ప్రతి ఒక్కరి వివరాలను తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు. జైలు పరిసరాల్లో 24 గంటల పాటు నిరంతర నిఘా కొనసాగిస్తూ సీసీ కెమెరాలు ఎల్లప్పుడూ పనిచేసేలా పర్యవేక్షించాలని, జైలు గోడలు, ప్రవేశ ద్వారాల వద్ద భద్రతను మరింత బలోపేతం చేసి, సెంట్రీ విధులను అప్రమత్తంగా నిర్వహించాలని సూచించారు. అత్యవసర పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు భద్రతా సిబ్బందికి క్రమం తప్పకుండా మాక్ డ్రిల్స్ నిర్వహించాలని, జైలు భద్రతకు సంబంధించిన ప్రతి అంశంలో పోలీసు శాఖ మరియు జైలు శాఖ అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ విజిటింగ్ లో ఎస్పీ వెంబడి



అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి ఐపిఎస్, ఇతర జైలు అదికారులు తదితరులు ఉన్నారు.

# హైదరాబాద్‌లో బాలికలు, మహిళలపై నానాటికీ పెరుగుతున్న నేరాలు..!

**తనపై పోక్సో కేసు పెట్టిందన్న కోపంతో బాధితురాలితో సహా ఆరుగురిని చంపిన విషయం తెలిసిందే. తాజాగా గత రెండు రోజుల్లోనే రాజధానిలో విద్యార్థినులను వేధించిన కేసులు మూడు నమోదయ్యాయి.**




**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 17, తెలంగాణ డెస్క్ :**
హైదరాబాద్‌లో బాలికలు, యువతులపై నానాటికీ నేరాలు పెరిగిపోతున్నాయి. రంగారెడ్డి జిల్లా షాబాద్‌లో 17 ఏండ్ల యువతిని ప్రేమ పేరుతో వేధించిన ఓ వ్యక్తి.. తనపై పోక్సో కేసు పెట్టిందన్న కోపంతో బాధితురాలితో సహా ఆరుగురిని చంపిన విషయం తెలిసిందే. తాజాగా గత రెండు రోజుల్లోనే రాజధానిలో విద్యార్థినులను వేధించిన కేసులు మూడు నమోదయ్యాయి.

**బడికి వెళ్తున్న బాలికపై:**
సనత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో తొమ్మిదో తరగతి చదువుతున్న బాలికపై ఓ యువకుడు లైంగికదాడికి పాల్పడ్డాడు. బుధవారం ఉదయం స్కూల్‌కు వెళ్తున్న బాలికను వెంబడించిన షాబాబ్ అనే వ్యక్తి.. ఆమెను బలవంతంగా బైక్‌పై ఎక్కించుకుని సనత్‌నగర్ పరిధిలోని ఒక పార్కుకు తీసుకెళ్లాడు. అనంతరం ఆమెపై లైందికదాడికి పాల్పడ్డాడు. అనంతరం బాధితురాలు అఘాయిత్యానికి సంబంధించిన వివరాలను తల్లిదండ్రులకు చెప్పడంతో.. పోలీసులకు ఫిర్యాదు చేశారు. షాబాబ్‌పై పోక్సో కేసు నమోదుచేసి అదుపులోకి తీసుకున్నారు.

**9 ఏండ్ల బాలికతో అసభ్యంగా..**
కుల్సుంపుర పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇందిరమ్మ డబుల్ బెడ్‌రూమ్ కాలనీలో ఎఫ్ బ్లాక్‌లో 9 ఏండ్ల బాలికతో ఓ వ్యక్తి అసభ్యంగా ప్రవర్తించాడు. నీలోఫర్ దవాఖాన వద్ద చాయ్ విక్రయిస్తూ జీవనం సాగించే హజీజ్ అబ్దుల్ అనే వ్యక్తి నాలుగో తరగతి చదువుతున్న బాలికకు ముద్దు పెట్టడం, ప్రైవేట్ భాగాలను తాకుతూ అసభ్యంగా ప్రవర్తించాడు. ఇదంతా సీసీటీవీ కెమెరాల్లో రికార్డయింది. అదికాస్తా బయటకు రావడంతో బాధితురాలి తల్లిదండ్రులు, స్థానికులు ఆగ్రహం వ్యక్తంచేశారు. అంతా కలిసి నిందితుడిపై దాడి చేయడంతో హజీజ్ తీవ్రంగా గాయపడ్డాడు. దీంతో పోలీసులు అతడిని ఉస్మానియా దవాఖానకు తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ మరణించారు. ఈఘటనపై కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

**9వ తరగతి విద్యార్థినితో ఉపాధ్యాయుడి ప్రేమ..**
ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం ప్రాంతానికి చెందిన దంపతులు హైదరాబాద్‌లోని మూసాపేట జనతానగర్‌లో నివసిస్తున్నారు. వారికి ఇద్దరు కుమార్తెలు. కూలి పనిచేసుకుని జీవనం సాగిస్తున్నారు. పెద్ద కుమార్తె (14) స్థానికంగా ఉన్న ఓ ప్రైవేటు పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నది. అదే స్కూల్‌లో పోలాకి నరేశ్ అనే వ్యక్తి ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నాడు. పాఠశాల సమయం ముగిశాక విద్యార్థులకు ట్యూషన్ సైతం చెప్పేవాడు. ఈ క్రమంలో సదరు బాలికతో ఏర్పడిన పరిచయం ప్రేమగా మారింది. ఈ విషయం తెలుకున్న బాలిక తల్లిదండ్రులు ఆమెను మందలించారు. బుధవారం పాఠశాలకు వెళ్లిన వారు.. తమ కుమార్తెను నరేష్ ప్రేమ పేరుతో ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నట్లు యాజమాన్యానికి ఫిర్యాదు చేశారు. గురువారం ఉదయం స్కూల్‌కి వెళ్లిన బాలిక.. మధ్యాహ్నం భోజనం చేయలేదు. దీంతో తోటి విద్యార్థులు అడగడంతో కడుపునొప్పిగా ఉందని చెప్పడంతో ఉపాధ్యాయులు ఆమె కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. వరుసకు సోదరుడైన వ్యక్తితో మధ్యాహ్నం 3 గంటలకు బాలికను ఇంటికి పంపారు. అయితే ఇంటికి వెళ్లిన బాలిక.. నరేశ్‌కు వీడియో కాల్ చేసి ఆత్మహత్య చేసుకుంటున్నట్లు చెప్పింది. ఆందోళనకు గురైన అతడు బాలిక పెద్దమ్మకు ఫోన్ చేసి సమాచారమిచ్చాడు. వారంతా ఇంటికెళ్లి చూడగా అప్పటికే ఆమె ఉరేసుకుని కనిపించింది. స్థానికుల సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు

# నడిరోడ్డుపై ప్రమాదకర గుంత.. పట్టించుకోని అధికారులు.!



**హైదరాబాద్ పల్స్, జూలై 17, నర్సింహులపేట :**
మండలంలోని ప్రధాన రహదారిపై ఆకేరు బ్రిడ్జి సమీపంలో కౌసల్యాదేవిపల్లి నుంచి నర్సింహులపేట వెళ్లే రహదారి మధ్యలో పైపులైన్ పగిలిపోవడంతో రోడ్డు కోతకు గురై రోడ్డు మధ్యలో గుంత ఏర్పడి ప్రమాదకరంగా మారింది. ప్రధాన రహదారి కావడంతో నిత్యం వందలాది వాహనాలు, పాఠశాల బస్సులు, ద్విచక్ర వాహనదారులు ఈ మార్గంలో ప్రయాణిస్తుంటారు. అయితే ఆకేరు బ్రిడ్జికి సమీపంలో పైపులైన్ లీకేజీ కారణంగా ఏర్పడిన ఈ గుంతను ఎవరూ పట్టించుకోకపోవడంతో రోజురోజుకూ విస్తరిస్తోంది. ముఖ్యంగా రాత్రి వేళల్లో ప్రయాణించే వాహనదారులకు ఈ గుంత కనిపించకపోవడంతో అదుపు తప్పి కింద పడిపోతున్న సంఘటనలు తరచూ చోటు చేసుకుంటున్నాయి. సంబంధిత అధికారులు పట్టించుకోని రోడ్డు మధ్యలో పగిలిపోయిన పైపులైనుకు మరమ్మతులు చేసి ప్రమాదాలు జరగకుండా చూడాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# పటాన్‌చెరు ఫాదర్ స్కూల్ విద్యార్థిని శ్రీ హరిణికి కోచ్ అభినందనలు

## మెదక్ జిల్లా బాస్కెట్‌బాల్ జట్టుకు ఎంపిక



**పటాన్‌చెరు, హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 17 :**
మెదక్ బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 31 నుంచి ఆగస్టు 2 వరకు హైదరాబాద్‌లోని విక్టరీ ప్లేగ్రౌండ్‌లో నిర్వహించనున్న 12వ సబ్ జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ బాస్కెట్‌బాల్ చాంపియన్‌షిప్ (బాలికల విభాగం) పోటీలకు పటాన్‌చెరు ఫాదర్ స్కూల్‌కు చెందిన విద్యార్థిని శ్రీ హరిణి మెదక్ జిల్లా జట్టుకు ఎంపిక కావడం పట్ల పాఠశాలలో హర్షం వ్యక్తమైంది. ఈ సందర్భంగా స్కూల్ బాస్కెట్‌బాల్ కోచ్ మాట్లాడుతూ, జిల్లా స్థాయిలో ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశాన్ని దక్కించుకున్న శ్రీ హరిణిని అభినందించారు. క్రమశిక్షణతో సాధన కొనసాగిస్తూ మెదక్ జిల్లాకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ విజయానికి కృషి చేసిన శ్రీ హరిణి ఆమె తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులకు కోచ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాబోయే పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి విజేతగా నిలిచి పాఠశాల ప్రతిష్ఠను మరింత పెంచాలని ఆకాంక్షిస్తూ శ్రీ హరిణికి శుభాకాంక్షలు తెలిపారు.

# నూతనంగా ఎస్.హెచ్.ఓ లుగా బాధ్యతలు స్వీకరించిన ప్రవీణ్ రెడ్డి, లాలు నాయక్

**అమీన్పూర్ ప్రవీణ్ రెడ్డి, రామచంద్రపురం లాలు నాయక్**

**దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన నూతన ఎస్‌హెచ్‌వోలు**

**అమీన్పూర్, హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 17 :**
బీరంగూడ గుట్ట శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అమీన్పూర్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ ప్రవీణ్ రెడ్డి, రామచంద్రపురం స్టేషన్ హౌస్ ఆఫీసర్ లాలూ నాయక్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ చైర్మన్ సుధాకర్ యాదవ్ వారిని ఆలయానికి ఆహ్వానించి, శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొని నూతన ఎస్‌హెచ్‌వోలకు శుభాకాంక్షలు తెలిపారు.



# సరూర్ నగర్ యువ సంగ్రామ సదస్సు: తెల్లాపూర్ నుండి భారీ తరలింపు

## బిఆర్ఎస్ సీనియర్ నాయకులు హర్ష

**రామచంద్రపురం, హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 17 :**
పటాన్‌చెరు నియోజకవర్గం ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నాయకులు గూడెం మహిపాల్ రెడ్డి ఆదేశాల మేరకు, నేడు సరూర్ నగర్ వేదికగా జరగబోయే 'యువ సంగ్రామ సదస్సు'ను అత్యంత ప్రతిష్టాత్మకంగా, విజయవంతం చేయాలని తెల్లాపూర్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు హర్ష పిలుపునిచ్చారు. ఈ సదస్సులో పాల్గొని యువత తమ శక్తిని ప్రదర్శించాలని ఆయన కోరారు.

**సరూర్ నగర్ సదస్సుకు భారీ తరలింపు**

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మార్గదర్శకత్వంలో, తెల్లాపూర్ నుండి సుమారు 400 నుండి 500 మంది యువకులు పెద్ద ఎత్తున జిఎంఆర్ పాయింట్‌కు చేరుకోనున్నారు. అక్కడి నుండి సుమారు 5,000 మందికి పైగా కార్యకర్తలు, యువకులు కలిసి సరూర్ నగర్ సదస్సు ప్రాంగణానికి తరలివెళ్తారని హర్ష వెల్లడించారు. ఈ భారీ ప్రదర్శన ద్వారా పార్టీ పట్ల యువతకున్న ఆదరణను చాటిచెబుతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

**యువతకు పిలుపు**

"మన ప్రియతమ నాయకుడు, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నగారి ఆదేశాలను శిరసావహిస్తూ, సరూర్ నగర్‌లో జరగబోయే యువ సంగ్రామ సదస్సును విజయవంతం చేయడం మన బాధ్యత. తెల్లాపూర్ యువత అధిక సంఖ్యలో తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని,



మన ఐక్యతను నిరూపించాలని కోరుతున్నాను," అని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు హర్ష పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే ప్రతి కార్యకర్త మరియు యువజన నాయకులు క్రమశిక్షణతో వ్యవహరించి, సదస్సును విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఎల్‌నినో వల్ల ప్రత్యామ్నాయ పంటలపై దృష్టిపెట్టాలి

## మండల వ్యవసాయ అధికారి వినయ్ కుమార్

**హైదరాబాద్ పల్స్, జూలై 17, నర్సింహులపేట :**
ఎల్‌నినో ప్రభావం వల్ల వర్షపాతం లోపించి వర్షాభావ పరిస్థితులు ఏర్పడుతున్న నేపథ్యంలో, రైతులు నీరు తక్కువగా అవసరమయ్యే స్వల్పకాలిక ప్రత్యామ్నాయ పంటలను (ఆరుతడి పంటలు) సాగు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి వినయ్ కుమార్ అన్నారు. శుక్రవారం మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం పెద్దనాగారం స్టేజ్ గ్రామ పంచాయతీ ఆవరణలో సర్పంచ్ భుక్య సొనియా అధ్యక్షతన అవగాహన సదస్సు ను ఏర్పాటు చేసుకోవటం జరిగింది. ప్రస్తుతం ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు ఆలస్యమవుతున్న నేపథ్యంలో రైతులు వర్షాభావ పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపిక చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి గంధం వినయ్ కుమార్ సూచించారు. ఈ సందర్భంగా పెద్ద నాగారం స్టేజ్ రైతు పొలాలను సందర్శించి, రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి పరిస్థితులను పరిశీలించారు. వర్షాలు ఆలస్యమైతే దీర్ఘకాలిక పంటల కంటే స్వల్పకాలిక పంటలు సాగు చేయడం ద్వారా నష్టాలను తగ్గించుకోవచ్చని తెలిపారు. రైతులు పెసర, మినుము, కంది, జొన్న, సజ్జ, రాగులు, కూరగాయలు వంటి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని సూచించారు. వర్షపాతం స్థిరపడిన తర్వాతే విత్తనాలు విత్తడం, నేలలో తగినంత తేమ ఉన్నప్పుడు మాత్రమే విత్తడం మంచిదన్నారు. అధికారులు రైతులకు వర్షాభావ పరిస్థితుల్లో పంటల



యాజమాన్యం, తేమ సంరక్షణ చర్యలు, నీటి వినియోగంలో పొదుపు పద్ధతులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ వంశీ, వ్యవసాయ విస్తరణ అధికారి టి. శరత్ చంద్ర, మరియు పంచాయతీ సెక్రటరీ, రైతులు బొబ్బ సోమి రెడ్డి, హరిలాల్ తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్యకు చిరునామా..

# మరోసారి సత్తా చాటిన బ్రిలియంట్ హై స్కూల్

**హైదరాబాద్ పల్స్, జూలై 17, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి :**
నాణ్యమైన విద్యను అందిస్తూ విద్యార్థులను ఉన్నత లక్ష్యాల వైపు నడిపిస్తున్న మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ పట్టణంలోని బ్రిలియంట్ హై స్కూల్ మరోసారి తన విద్యా ప్రమాణాలను నిరూపించుకుంది. గురువారం విడుదలైన నీట్ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో పాఠశాల పూర్వ విద్యార్థి విశాల్ 442 మార్కులు సాధించి ఎంబీబీఎస్ సీటు పొందడం పాఠశాలకు మరో గౌరవాన్ని తీసుకొచ్చింది. విద్యార్థుల్లో పోటీ తత్వాన్ని పెంపొందించడంతో పాటు, క్రమశిక్షణ, విలువలతో కూడిన విద్యను అందించడంలో బ్రిలియంట్ హై స్కూల్ ప్రత్యేక గుర్తింపు పొందుతోంది. ప్రతి విద్యార్థి ప్రతిభను వెలికితీసేలా ఉపాధ్యాయులు అందించే మార్గదర్శకత్వం, యాజమాన్యం చూపుతున్న ప్రోత్సాహం కారణంగా పాఠశాల నుంచి ప్రతి సంవత్సరం వివిధ రంగాల్లో ప్రతిభావంతులు వెలుగులోకి వస్తున్నారు. నీట్ వంటి జాతీయ స్థాయి పోటీ పరీక్షలో విశాల్ విజయం సాధించడం పాఠశాల విద్యా నాణ్యతకు నిదర్శనంగా నిలిచిందని పలువురు అభిప్రాయపడుతున్నారు.



విశాల్ సాధించిన ఈ విజయం ఇతర విద్యార్థులకు సైతం స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ వకంతుల అప్పారావు విశాల్‌ను అభినందిస్తూ, భవిష్యత్తులో సమాజానికి సేవలందించే ఉత్తమ వైద్యునిగా ఎదగాలని ఆకాంక్షించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, పూర్వ విద్యార్థులు విశాల్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ, బ్రిలియంట్ హై స్కూల్ పేరు మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని ఆకాంక్షించారు

# నిరుపేద కుటుంబం నుంచి నీట్‌లో ప్రతిభ చాటిన మోడం మేఘన

**డాక్టర్ కావాలనే లక్ష్యంతో సాధించిన విజయం**

**కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయుల అభినందనలు**

**గ్రామీణ విద్యార్థులకు స్ఫూర్తిగా నిలిచిన మేఘన**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 17, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :**
ఆర్థిక పరిస్థితులు అనుకూలంగా లేకపోయినా, కష్టపడే తత్వం, లక్ష్యంపై అచంచలమైన నమ్మకం ఉంటే ఎలాంటి విజయాన్నైనా సాధించవచ్చని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం మోతే పట్టినగర్ గ్రామానికి చెందిన మోడం మేఘన నిరూపించింది. ఇటీవల విడుదలైన నీట్ ఫలితాల్లో ప్రతిభ కనబరిచి వైద్య విద్యలో ప్రవేశానికి అర్హత సాధించిన మేఘన ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటోంది. మేఘన తల్లిదండ్రులు మోడం వెంకటేశ్వర్లు, వెంకటరమణ. సాధారణ, నిరుపేద కుటుంబంలో జన్మించిన ఆమె చిన్నప్పటి నుంచే చదువుపై అపారమైన ఆసక్తి పెంచుకుంది. కుటుంబ ఆర్థిక పరిస్థితులు అంతగా సహకరించకపోయినా, తల్లిదండ్రులు తమ కూతురు చదువులో ఎలాంటి ఆటంకం రాకుండా తమ వంతు సహకారం అందించారు. మేఘన కూడా వారి ఆశలను వమ్ము చేయకుండా ప్రతి తరగతిలోనూ ప్రతిభ కనబరుస్తూ ముందుకు సాగింది. పదో తరగతి విద్యను సారపాకలోని ఎంఎస్ఆర్ స్కూల్‌లో అభ్యసించిన మేఘన అత్యుత్తమ ఫలితాలు సాధించింది. అనంతరం భద్రాచలంలోని లిటిల్ ఫ్లవర్స్ జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్ పూర్తి చేసి అత్యధిక మార్కులు సాధించింది. అప్పటికే డాక్టర్ కావాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకున్న ఆమె, అదే క్రమశిక్షణతో నీట్ పరీక్షకు సిద్ధమైంది. ప్రతిరోజూ క్రమబద్ధమైన ప్రణాళికతో చదువుతూ, నిరంతర శ్రమతో పరీక్షను ఎదుర్కొని ప్రతిభ కనబరిచింది. నీట్‌లో విజయం సాధించిన విషయం తెలిసిన వెంటనే గ్రామంలో ఆనంద వాతావరణం నెలకొంది. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు మేఘనను అభినందిస్తూ ఆమె భవిష్యత్తు మరింత ఉన్నతంగా ఉండాలని ఆకాంక్షించారు. ఒక సాధారణ గ్రామీణ కుటుంబం నుంచి వచ్చిన విద్యార్థిని జాతీయ స్థాయి పోటీ పరీక్షలో ప్రతిభ కనబరచడం గ్రామానికి గర్వకారణమని పలువురు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మేఘన మామయ్య నాని మాట్లాడుతూ, "పై చదువులు కొనసాగించాలనే ఆలోచనే చాలా కుటుంబాలకు కష్టంగా ఉండే పరిస్థితుల్లో, మేఘన డాక్టర్ కావాలనే లక్ష్యాన్ని చిన్నప్పటి నుంచే ఏర్పరుచుకుంది. ఎన్నో ఇబ్బందులు ఎదురైనా



వెనక్కి తగ్గకుండా పట్టుదలతో చదివి ఈ విజయాన్ని సాధించింది. ఇది మా కుటుంబానికే కాదు, మా గ్రామానికీ ఎంతో గర్వకారణం. ఈ ఆనందాన్ని మాటల్లో చెప్పలేం. భవిష్యత్తులో మంచి వైద్యురాలిగా ఎదిగి సమాజానికి సేవ చేయాలని కోరుకుంటున్నాం" అని అన్నారు. మేఘన విజయం గ్రామీణ ప్రాంతాల్లో చదువుకుంటున్న విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని పలువురు విద్యావేత్తలు అభిప్రాయపడ్డారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ లక్ష్యాన్ని వదలకుండా కృషి చేస్తే విజయాన్ని సాధించవచ్చని ఆమె నిరూపించిందన్నారు. డాక్టర్ కావాలనే కలను నిజం చేసుకునేందుకు మేఘన వేసిన ఈ తొలి అడుగు భవిష్యత్తులో మరెంతో మంది విద్యార్థులకు మార్గదర్శకంగా నిలుస్తుందని గ్రామస్థులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# మర్రిగూడెంలో నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య





**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 17, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం మర్రిగూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకి ఘన స్వాగతం పలికారు. అనంతరం పంచాయతీ భవనాన్ని పరిశీలించిన ఆయన, గ్రామాభివృద్ధికి గ్రామ పంచాయతీలు కీలకమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ... ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు పంచాయతీ కార్యాలయాలు సమర్థవంతంగా పనిచేయాలని, గ్రామాల సమగ్ర అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కట్టుబడి ఉందని అన్నారు. అనంతరం గ్రామ సర్పంచ్‌ను పంచాయతీ కార్యాలయంలోని సర్పంచ్ కుర్చీలో స్వయంగా కూర్చోబెట్టి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల విశ్వాసానికి అనుగుణంగా గ్రామాభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా సర్పంచ్‌ను శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.


# స్వామి నాయక్ ప్రతిభకు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రశంసలు....





**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 17, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** జనగామ జిల్లా దేవరుప్పుల మండలం ధరావత్ తండాకు చెందిన శారీరక వికలాంగుడు స్వామి నాయక్ అసాధారణ ప్రతిభను యాదగిరిగుట్ట మండలం లప్ప నాయక్ తండలో చూసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అబ్బురపడ్డారు. చేతులు లేకపోయినా, కాళ్ల వేళ్ల సహాయంతో మొబైల్ ఫోన్‌ను చాకచక్యంగా ఆపరేట్ చేయడంతో పాటు, అదే కాళ్ల వేళ్లతో తెల్ల కాగితంపై "తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకి ధన్యవాదాలు" అని రాయడం అక్కడ ఉన్న వారందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. స్వామి నాయక్ ప్రతిభను అభినందించిన బీర్ల ఐలయ్య, జనగామ జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి ఆయనకు అవసరమైన ప్రభుత్వ సదుపాయాలు అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు, ఔట్‌సోర్సింగ్ విధానంలో ఉద్యోగ అవకాశం కల్పించే దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా స్వామి నాయక్‌ను శాలువాతో సన్మానించి, ఆయన ఆత్మవిశ్వాసం, పట్టుదలను బీర్ల ఐలయ్య ప్రశంసించారు.

# స్కూల్‌లో మత బోధనలపై ఎన్.హెచ్.ఆర్.సీ ఆగ్రహం.. కలెక్టర్, ఎస్పీకి కీలక ఆదేశాలు




**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 17, తెలంగాణ డెస్క్:**
హైదరాబాద్ సైదాబాద్‌లోని సక్సెస్ ప్రైవేట్ స్కూల్‌లో మతబోధనలు చేస్తున్నట్టు తల్లిదండ్రులు ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. స్కూల్ లో రెండవ తరగతి చదువుతున్న విద్యార్థికి డైరీలో ఖురాన్ చదవాలంటూ హోం వర్క్ ఇవ్వడంతో అతడి తల్లిదండ్రులు స్కూల్ కు వెళ్లి యాజమాన్యాన్ని నిలదీశారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోనను రికార్డ్ చేసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఈ ఘటనపై ఇప్పటికే పలువురు బీజేపీ నాయకులు స్పందిస్తూ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయగా.. తల్లిదండ్రుల ఫిర్యాదుతో కేసు నమోదైంది. బీఎస్ఎస్ 299, జువైనల్ సెక్షన్ 75కింద పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రిన్సిపాల్, యాజమాన్యంతో పాటు డైరీలో ఖురాన్ హోం వర్క్ గా పేర్కొన్న టీచర్ పైనా కేసు నమోదైంది. మరోవైపు ఈ ఘటనపై ఎన్‌హెచ్‌ఆర్‌సీ సైతం సీరియస్ అయ్యింది. ఇది మానవ హక్కుల ఉల్లంఘన కిందికి వస్తుందని తెలిపింది. మతబోధనలపై స్కూల్ వివరణ ఇవ్వాలని కోరింది. హైదరాబాద్ సీపీ, కలెక్టర్, డీఈవోకు నోటీసులు ఇచ్చి రెండు వారాల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశించింది.

# పీపీఎల్ తెలంగాణ రాష్ట్ర రిసోర్స్ పర్సన్ గా ఐనాల పరశురాములు నియామకం



**మరిపెడ, హైదరాబాద్ పల్స్, జులై 17 :** ప్రోగ్రెసివ్ పేరెంట్స్ లీగ్ తెలంగాణ రాష్ట్ర రిసోర్స్ పర్సన్ గా మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన ఐనాల పరశు రాములు ను స్వేరోస్ సంస్థ చీఫ్, సుప్రీమ్ స్వేరో డాక్టర్ ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ఐపిఎస్ (విఆర్ఎస్) ఆదేశానుసారం నియమించినట్లు పిపిఎల్ రాష్ట్ర అధ్యక్షులు మచ్చ నర్సయ్య తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ఐనాల పరశు రాములు గతంలో మరిపెడ గురుకుల పేరెంట్స్ కమిటీ చైర్మన్ గా, సుమారు ఐదు సార్లు, మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి గా, జిల్లా చైర్మన్ గా, భద్రాద్రి కొత్తగూడెం జోన్ కార్యదర్శి గా పనిచేసి నిరంతరం గురుకుల విద్యార్థిని, విద్యార్థుల అభివృద్ధికి, ఎంతోమంది విద్యార్థిని, విద్యార్థుల భవిష్యత్తు కోసం అప్పటి గురుకులాల కార్యదర్శి డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ ఐపిఎస్ మార్గదర్శకంలో పనిచేసి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందిన సందర్భంగా రాష్ట్ర రిసోర్స్ పర్సన్ గా నియమించినట్లు తెలిపారు.విద్యారంగ సమస్యల పరిష్కారం, విద్యార్థుల అభివృద్ధికి, ఎదుగుదలకు కృషి చేస్తా.. పీపీఎల్ తెలంగాణ రాష్ట్ర రిసోర్స్ పర్సన్ నాపై నమ్మకంతో పీపీఎల్ తెలంగాణ రాష్ట్ర రిసోర్స్ పర్సన్ గా నియమించినందుకు సుప్రీమ్ స్వెరో డాక్టర్ ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ఐపిఎస్ వి.అర్.ఏస్ ప్రత్యేక కృతజ్ఞతలు, మరియు పిపిఎల్ రాష్ట్ర అధ్యక్షులు మచ్చ నర్సయ్య, సీనియర్ ఎస్ఆర్పీ చాతల్ల సదానందం, రాష్ట్ర కమిటీకి, సిఆర్ఓ లకు అందరికీ ఐనలా పరుశరామ్ ధన్యవాదాలు తెలిపారు.

# యువత ఉపాధి అవకాశాలను సృష్టించాలి : ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

## ఆలేరు బైపాస్ రోడ్డులో 'మద్రాస్ ఫిల్టర్ కాఫీ' షాప్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 17, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని బైపాస్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన 'మద్రాస్ ఫిల్టర్ కాఫీ' షాప్‌ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా షాప్ యజమానులు, నిర్వాహకులు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి పూలమాలతో ఘన స్వాగతం పలికి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి షాప్‌ను ప్రారంభించి, అక్కడ అందుబాటులో ఉన్న ఫిల్టర్ కాఫీతో పాటు ఇతర ఆహార పదార్థాలను పరిశీలించారు.ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ, ఆలేరు పట్టణంలో యువత ఉపాధి అవకాశాలను సృష్టించే విధంగా కొత్త వ్యాపార సంస్థలు ప్రారంభం కావడం సంతోషకరమని అన్నారు.స్థానికంగా నాణ్యమైన సేవలు అందించే ఇలాంటి వ్యాపార సంస్థలు విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ, షాప్ యజమానులకు శుభాకాంక్షలు తెలిపారు. వినియోగదారులకు పరిశుభ్రమైన వాతావరణంలో నాణ్యమైన ఆహార పదార్థాలు, సేవలు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వ్యాపారవేత్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రోటోకాల్ పాటించని రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలి....

## రఘునాథపురం సర్పంచ్ పల్లె సంతోష్ గౌడ్



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 17, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి:** రాజపేట మండలం రఘునాథపురం గ్రామంలో సర్వేనెంబర్ 191 లో 6 ఎకరాల భూమిని మార్కెట్ కమిటీ గిడ్డంగుల నిర్మాణానికి కేటాయిస్తూ భూమి పంచనామాకు వచ్చిన రెవిన్యూ అధికారులు ఎమ్మార్వో రవికుమార్, ఆర్.ఐ నర్సింహులు, రఘునాథపురం గ్రామ సర్పంచ్ పల్లె సంతోష్ గౌడ్ కి మరియు పాలకవర్గ సభ్యులకు ఎలాంటి సమాచారం లేకుండానే గ్రామపంచాయతీ తీర్మానం కూడా అడగకుండానే పంచనామ చేసి మమ్మల్ని అగౌరపరచడంపై వారు ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది. అందుకు కారణమైన అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది. కనీసం రాసిన పంచనామాను సర్పంచ్ గా నాకు చదివి వినిపించక ముందుకే సాక్షిగా సంతకం చేయాలని చెప్పిన రెవెన్యూ ఇన్స్పెక్టర్ పైన చర్యలు తీసుకోవాలని సర్పంచ్ డిమాండ్ చేశారు. లేని పక్షంలో త్వరలోనే జిల్లా కలెక్టర్ ని కలిసి జరిగిన విషయాన్ని లిఖితపూర్వకంగా తెలియజేస్తామని చెప్పడం జరిగింది. మార్కెట్ కమిటీ గిడ్డంగుల నిర్మాణానికి మేము వ్యతిరేకం కాదని కానీ ఒక సర్పంచ్ గా కనీస గౌరవ మర్యాద లేకుండా ప్రవర్తించిన అధికారులపై చర్యలకు ఆదేశించాలని వారు డిమాండ్ చేశారు.

# గగన్‌యాన్ సైంటిస్టుల వీఆర్ఎస్, రాజీనామాలకు కేంద్రం నో..!

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 17, తెలంగాణ డెస్క్:**
భారతదేశంలోని అంతరిక్ష పరిశోధనల్లో అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'గగన్‌యాన్' వంటి కీలక మిషన్ల విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మిషన్‌కు ఎటువంటి ఆటంకాలు కలగకుండా ఉండేందుకు గగన్‌యాన్‌తో పాటు ఇస్రో కు చెందిన ఇతర ప్రధాన అంతరిక్ష ప్రాజెక్టులలో పనిచేస్తున్న శాస్త్రవేత్తలు, సాంకేతిక సిబ్బంది సమర్పించే స్వచ్ఛంద పదవీ విరమణ, రాజీనామా దరఖాస్తులను ఇకపై సాధారణ పద్ధతిలో ఆమోదించబోమని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది.

**మిషన్లు సజావుగా సాగేందుకు నిబంధనలు కఠినతరం..**
దేశ భద్రత, వ్యూహాత్మక ప్రయోజనాలు, అంతరిక్ష పరిశోధనల కాలపరిమితిని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. అనుభవజ్ఞులైన శాస్త్రవేత్తలు ప్రాజెక్టుల మధ్యలో తప్పుకోవడం వల్ల మిషన్ల పురోగతి మందగించే ప్రమాదం ఉందని ప్రభుత్వం భావిస్తోంది. అత్యంత అసాధారణమైన లేదా అనివార్యమైన పరిస్థితుల్లో మినహా, సాధారణ కారణాలతో ఇచ్చే రాజీనామాలను తిరస్కరించాలని సంబంధిత విభాగాలకు ఆదేశాలు జారీ చేసింది. రాబోయే




కాలంలో ప్రయోగించనున్న మానవసహిత అంతరిక్ష యాత్రను పూర్తి విజయవంతం చేయడంపైనే ప్రభుత్వం ప్రస్తుతం దృష్టి సారించింది.

# లప్ప నాయక్ తండా వాసుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా : ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

## లప్ప నాయక్ తండా, రాళ్ల జనగాం గ్రామాల్లో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మార్నింగ్ వాక్..

## ఆకట్టుకున్న సంప్రదాయ ఆహారం జొన్న రొట్టె సోలాయ్ తో అల్పాహారం చేసిన బీర్ల ఐలయ్య









**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 17, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని లప్ప నాయక్ తండా, రాళ్ల జనగాం గ్రామాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య శుక్రవారం ఉదయం మార్నింగ్ వాక్ కార్యక్రమాన్ని నిర్వహించారు.గ్రామ ప్రజలతో కలిసి నడుస్తూ వారి సమస్యలను నేరుగా తెలుసుకుని, పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. మార్నింగ్ వాక్ అనంతరం తాండ వాసుల తో కలసి సంప్రదాయ ఆహారం జొన్న రొట్టె సోలాయ్ తో సామూహికంగా అల్పాహారం చేశారు.ముందుగా బస్వాపూర్ రిజర్వాయర్ నిర్మాణం వల్ల భూ నిర్వాసితులుగా మారిన లప్ప నాయక్ తండా వాసులకు దాతర్‌పల్లి సమీపంలో కేటాయించిన పునరావాస స్థలాన్ని ప్రభుత్వ విప్ పరిశీలించారు. అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, తండా ప్రజలతో మాట్లాడారు. ఈ సందర్భంగా తాగునీటి సరఫరా, విద్యుత్ సౌకర్యం, సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థతో పాటు ఇతర మౌలిక వసతులపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.భూ నిర్వాసితులకు అన్ని సౌకర్యాలతో కూడిన నివాస ప్రాంతాన్ని ఏర్పాటు చేయడం ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్న ఆయన, ఈ నెలలోనే ప్లాట్లను తండా వాసులకు అందజేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం వారిని నీళ్లలో ముంచగ ఈ ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు ఇస్తూ అవసరమైన అన్ని పనులను వేగంగా పూర్తి చేసి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.అనంతరం రాళ్ల జనగాం, లప్ప నాయక్ తండా గ్రామాల్లో నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రారంభించారు. ఈ వాటర్ ప్లాంట్ ద్వారా గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులోకి రావడం సంతోషకరమని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్య రక్షణలో స్వచ్ఛమైన తాగునీరు కీలకమని, గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.ఈ సందర్భంగా లప్ప నాయక్ తండా వాసులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు ఘన స్వాగతం పలికి, గ్రామ అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలపై కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి కృషి చేస్తున్న ఎమ్మెల్యేకు వారు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# భువనగిరి హౌసింగ్ బోర్డులో ఇందిరమ్మ చీరల పంపిణీ...

## పంపిణీ చేసిన చైర్ పర్సన్ తంగాళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్, కౌన్సిలర్ బింగి నరేష్

## మహిళలను ఆర్థికంగా ఆత్మనిర్బరంగా తీర్చిద్దడమే మా ప్రభుత్వ లక్ష్యం...

## భువనగిరి మున్సిపల్ చైర్ పర్సన్ తంగాళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్,

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 17, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు భువనగిరి పట్టణంలోని 10వ వార్డు హౌసింగ్ బోర్డు కాలనీలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి గౌరవ చైర్ పర్సన్ శ్రీమతి తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్ ముఖ్య అతిధిగా విచ్చేయగా, స్థానిక 10వ వార్డు కౌన్సిలర్ బింగి నరేష్ ఆధ్వర్యంలో హౌసింగ్ బోర్డు కాలనీలోని మహిళా సంఘాల సభ్యులకు చీరలను వారి చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ శ్రీమతి తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్ మాట్లాడుతూ... "మహిళల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ చీరల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టింది. పండుగ రోజుల్లో ప్రతి మహిళకు కొత్త చీర అందజేయాలనే ఉద్దేశ్యంతో ఈ పథకాన్ని అమలు చేస్తున్నాము. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి నాయకత్వంలో భువనగిరి పట్టణంలోని ప్రతి వార్డులో అర్హులైన మహిళలందరికీ ఎటువంటి వివక్ష లేకుండా చీరలు పంపిణీ చేస్తున్నాము. మహిళా స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేసి, మహిళలను ఆర్థికంగా ఆత్మనిర్భరంగా తీర్చిద్దడమే మా ప్రభుత్వ లక్ష్యం" అని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మెంబర్ తంగళ్లపల్లి రవికుమార్, కౌన్సిలర్లు పోలిశెట్టి అనిల్, కరుణాకర్, షరీఫ్ బాయ్, మైనార్టీ నాయకులు అమానుతుల్లా, స్థానిక నాయకులు, కవిత, స్థానిక





కాంగ్రెస్ నాయకులు,మహిళలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా వీరారెడ్డి నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

## ప్రజాసేవే లక్షంగా ముందుకు సాగుతా వీరారెడ్డి నరేందర్ రెడ్డి

**జీడిమెట్ల, జూలై 17,హైదరాబాద్ పల్స్ ప్రతినిధి :** జీడిమెట్ల 132వ డివిజన్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వీరారెడ్డి నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా ఏం ఎన్ రెడ్డి నగర్ కమ్యూనిటీ హాల్లో నిర్వహించబడ్డాయి .ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో హాజరై కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.వీరారెడ్డి నరేందర్ రెడ్డిని పుష్పగుచ్చాలు, శాలువాలతో ఘనంగా సత్కరించి, ఆయనకు దీర్ఘాయుష్షు, మంచి ఆరోగ్యం కలగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. ప్రజల సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ముందుండే నాయకుడిగా ఆయన ప్రత్యేక గుర్తింపు పొందారని కొనియాడారు.ఈ సందర్భంగా వీరారెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, "ప్రజల ప్రేమ, ఆశీర్వాదాలు, పార్టీ నాయకత్వం అందిస్తున్న ప్రోత్సాహమే నాకు మరింత సేవ చేయడానికి స్ఫూర్తినిస్తోంది. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ప్రతి కుటుంబానికి అందుబాటులో ఉండి ప్రజాసేవకు అంకితభావంతో పనిచేస్తాను" అని అన్నారు.నా జన్మదినం సందర్భంగా జీసీఎంసీ పారిశుద్ధ కార్మికులకు చీరలు అందచేయడం సంతోషంగా ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు, మహిళా నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# విద్యా రంగ సమస్యలు తక్షణమే పరిష్కరించాలి...

**దారుణంగా సంక్షేమ గురుకుల హాస్టళ్ల పరిస్థితి...**

**పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి ఆర్. ఉదయ్**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 17, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** విద్యను వ్యాపారంగా మార్చే విధానాలను ప్రభుత్వం వెంటనే నిలిపివేసి, ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలని, యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా ఉన్న సంక్షేమ, గురుకుల హాస్టళ్లలో నెలకొన్న సమస్యలను అత్యవసరంగా పరిష్కరించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) జిల్లా కార్యదర్శి ఆర్. ఉదయ్ డిమాండ్ చేశారు. యాదాద్రి జిల్లా ఆలేరులో జరిగిన పీడీఎస్‌యూ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జిల్లాలోని అనేక సంక్షేమ, గురుకుల హాస్టళ్లలో విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. చాలా హాస్టళ్లలో కనీస మౌలిక వసతులు కూడా లేకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. ముఖ్యంగా మరుగుదొడ్లు లేకపోవడంతో విద్యార్థులు హాస్టల్ ఆవరణ బయటకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ఇది విద్యార్థుల భద్రతకు, ఆరోగ్యానికి తీవ్ర ముప్పుగా మారిందని ఆందోళన



వ్యక్తం చేశారు. హాస్టళ్లలో తాగునీరు, పరిశుభ్రత, విద్యుత్, భోజనం, భద్రత వంటి కనీస సౌకర్యాలను ప్రభుత్వం వెంటనే కల్పించాలని, విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో చదువుకునే పరిస్థితులను ప్రభుత్వం కల్పించాల్సిన బాధ్యత ఉందని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని, కోరారు. ప్రైవేటు విద్యాసంస్థలు విద్యను పూర్తిగా వ్యాపారంగా మార్చి తల్లిదండ్రులను ఫీజుల పేరుతో దోచుకుంటున్నాయని, ప్రభుత్వం నిర్ణయించిన నిబంధనలను పట్టించుకోకుండా ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రతి విద్యార్థికి అందుబాటు ధరలో నాణ్యమైన విద్య అందేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని అన్నారు. అదేవిధంగా జిల్లాలో అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న పాఠశాలలను వెంటనే గుర్తించి వాటిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ప్రైవేటు యాజమాన్యాలతో కుమ్మక్కై నిబంధనల ఉల్లంఘనలను పట్టించుకోకుండా వ్యవహరిస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారులపై కూడా ప్రభుత్వం విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని ఆర్. ఉదయ్ డిమాండ్ చేశారు. ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేస్తూ ప్రైవేటు విద్యను ప్రోత్సహించే విధానాలను విరమించుకోవాలని, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, హాస్టళ్లను బలోపేతం చేయడానికి ప్రత్యేక నిధులు కేటాయించాలని, విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైతే జిల్లా, రాష్ట్ర వ్యాప్తంగా పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు మామిడాల ప్రవీణ్, నాయకులు ప్రణయ్, దార చందు, భాను, తమ్మడి చరణ్, బన్నీ, లవన్, కిరణ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటకలో దారుణం.. నడిరోడ్డులో నర్సు పై

# వేటకొడవలితో నరికి చంపిన ప్రేమోన్మాది

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 17, కర్ణాటక :** ప్రేమ పేరుతో యువతులపై జరుగుతున్న దారుణాలు నిత్యం వార్తల్లో నిలుస్తూనే ఉన్నాయి. రోజు దేశంలోని ఏదో ఒక మూలన తనను ప్రేమించాలని ఇబ్బందులు పెట్టడం, హత్యలు చేయడం వంటి ఘటనలు చోటు చేసుకుంటూనే ఉన్నాయి. తాజాగా ఇలాంటి ఘటనే కర్ణాటకలో చోటు చేసుకుంది. తనను ప్రేమించడం లేదనే కారణంతో ఓ యువతిని నింధితుడు అంతా చూస్తుండగానే బస్టాండ్ లో కత్తితో దారుణంగా నరికి హత్య చేశాడు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. వివరాల్లోకి వెళితే.. కర్ణాటకలోని దక్షిణ కన్నడ జిల్లా బంత్వాల్ తాలూకా పరిధిలోని బి.సి. రోడ్డు కేఎస్‌ఆర్టీసీ బస్ స్టాండ్‌లో గురువారం సాయంత్రం ఈ అత్యంత దారుణమైన ఘటన చోటు చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. కల్లాడ్కలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో నర్సుగా పనిచేస్తున్న లావణ్య (21) విధులను ముగించుకుని ఇంటికి వెళ్లేందుకు బస్సెక్కింది. అయితే, ఆమెను కొంతకాలంగా వన్ సైడ్ లవ్ పేరుతో వేధిస్తున్న చేతన్ (22) అనే ఉన్మాది కూడా అదే బస్సెక్కి బ్యాగులో నుంచి కత్తిని తీశాడు. అది గమనించి ప్రాణాలు కాపాడుకోవడానికి లావణ్య బస్సు దిగి బస్ స్టాండ్ ఆవరణలోకి పరుగెత్తినా, ఉన్మాది వెంబడించి ఆమె మెడ వెనుక భాగంలో కిరాతకంగా నరికాడు. ఈ దాడిలో తీవ్ర రక్తస్రావమై లావణ్య ఆస్పత్రికి తరలించే లోపే మృతి చెందింది. పట్టపగలు అందరూ చూస్తుండగానే జరిగిన ఈ భయానక హత్య స్థానికంగా తీవ్ర కలకలం గా మారింది. నిందితుడు చేతన్ లావణ్యకు దూరపు బంధువని, ఆమె తన ప్రేమను నిరాకరించిందనే కక్షతోనే ఈ ఘాతుకానికి ఒడిగట్టాడని పోలీసులు ప్రాథమిక విచారణలో తేల్చారు. దాడి అనంతరం



నిందితుడు ఆయుధాన్ని అక్కడే పడేసి కారులో పరారయ్యాడు. ఈ ఘటనపై బంత్వాల్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టగా, నిందితుడు చేతన్ ఎలుకల మందు తిని ఆత్మహత్యాయత్నానికి పాల్పడటంతో పోలీసులు అతడిని అదుపులోకి తీసుకుని ఆసుపత్రికి తరలించారు.

## “వందేమాతరం”: అవమానిస్తే 3 ఏళ్లు జైలు శిక్ష

# జాతీయ గేయానికి చట్టబద్ధమైన పవర్స్!

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 17, సెంట్రల్ బ్యూరో :**

భారత స్వాతంత్ర్య సమరంలో కోట్లాది మందిలో దేశభక్తిని రగిలించిన అమర గేయం ‘వందేమాతరం’కు ఇకపై చట్టబద్ధమైన గట్టి రక్షణ లభించనుంది. భారత జాతీయ గీతమైన ‘జనగణమన’కు ప్రస్తుతం చట్టపరంగా ఉన్న గౌరవ మర్యాదలు, రక్షణలన్నింటినీ వందేమాతరం గేయానికి కూడా వర్తింపజేయడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధమైంది. ఇందులో భాగంగా 1971 నాటి ‘జాతీయ గౌరవ అవమానాల నిరోధక చట్టం’కు కీలక సవరణలు చేసే ప్రతిపాదనకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఈ సవరణ ప్రకారం.. ఎవరైనా ఉద్దేశపూర్వకంగా వందేమాతరం గేయాన్ని అవమానించినా లేదా దాన్ని ఆలపించేటప్పుడు అడ్డుతగిలి అలజడి సృష్టించినా అది తీవ్రమైన నేరంగా పరిగణించబడుతుంది.

**పార్లమెంట్ వేదికగా చారిత్రక అడుగు:**

రానున్న జూలై 20 నుంచి ప్రారంభం కాబోతున్న పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ఈ సరికొత్త సవరణ బిల్లును ప్రవేశపెట్టేందుకు కేంద్రం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. ఈ బిల్లు గనుక ఉభయ సభల ఆమోదం పొంది చట్టంగా మారితే, భారత న్యాయ చరిత్రలో వందేమాతరం గేయానికి ప్రత్యక్ష




చట్టబద్ధమైన రక్షణ లభించడం ఇదే తొలిసారి అవుతుంది. ప్రస్తుతం అమలులో ఉన్న 1971 నాటి చట్టం కేవలం భారత జాతీయ పతాకం, భారత రాజ్యాంగం, జాతీయ గీతం (జనగణమన)లకు మాత్రమే చట్టపరమైన రక్షణ కల్పిస్తోంది. ఇప్పుడు ఆ పరిధిని మరింత విస్తృతం చేస్తూ వందేమాతరాన్ని కూడా ఇందులో చేర్చనున్నారు.

**శిక్షల వివరాలు ఇవే..**

ప్రస్తుతం ఉన్న చట్టం ప్రకారం.. ఎవరైనా జాతీయ గీతాన్ని ఆలపించకుండా అడ్డుకున్నా, పాడే సమయంలో కావాలని గందరగోళం సృష్టించినా మూడేళ్ల వరకు జైలు శిక్ష లేదా జరిమానా, లేదంటే ఈ రెండూ విధించే అవకాశం ఉంది. ఇప్పుడు తీసుకురాబోతున్న కొత్త సవరణ ద్వారా ఇదే శిక్షా నిబంధనలను వందేమాతరం గేయానికి కూడా వర్తింపజేయనున్నారు. అయితే ఈ ప్రతిపాదన చట్టరూపం దాల్చాలంటే ముందుగా పార్లమెంట్‌లోని లోక్‌సభ, రాజ్యసభలలో సుదీర్ఘ చర్చలు జరిగి, ఆమోదం పొందిన తర్వాత రాష్ట్రపతి సంతకం కావాల్సి ఉంటుంది.

**రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకున్న నిర్ణయం:**

గతంలో సెక్యులరిజం పేరుతో పాలించిన ప్రభుత్వాలు వందేమాతరం గేయానికి ఇవ్వాల్సిన అసలైన గుర్తింపును ఇవ్వడంలో పూర్తిగా విఫలమయ్యాయని బీజేపీ దీర్ఘకాలంగా వాదిస్తోంది. భారత స్వాతంత్ర్య పోరాటంతో ఈ గేయానికి ఎంతో చారిత్రక అనుబంధం ఉన్నప్పటికీ, కొన్ని వర్గాల నుంచి వచ్చిన అభ్యంతరాల కారణంగా గత పాలకులు దీనికి తగిన ప్రాధాన్యం ఇవ్వలేదని ప్రస్తుత పాలక వర్గం భావిస్తోంది. ఇటీవలి కాలంలో కొన్ని విపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాలలో, కొన్ని ప్రత్యేక వర్గాల కార్యక్రమాల్లో వందేమాతరం గేయానికి ఆశించిన స్థాయిలో గౌరవం దక్కలేదనే ఆరోపణలు కూడా వచ్చాయి. ఈ నేపథ్యంలో కేంద్రం తీసుకురాబోతున్న ఈ బిల్లులో ‘అవమానం’ అనే పదాన్ని ఏ విధంగా నిర్వచిస్తారనే అంశంపై ఇప్పుడు దేశవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది.

హైదరాబాద్ పల్స్

## అల్వాల్ ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షుడి ఏకగ్రీవం

**అధ్యక్షుడుగా అమర శ్రీనివాస్ ఏకగ్రీవ ఎన్నిక**

**సభ్యుల అభినందనల మధ్య బాధ్యతల స్వీకరణ**



**అల్వాల్, జూలై 17,హైదరాబాద్ పల్స్ ప్రతినిధి :** అల్వాల్ ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షుడిగా అమర శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో సంఘ సభ్యులు నూతన అధ్యక్షుడిని ఘనంగా సన్మానించి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన అమర శ్రీనివాస్ మాట్లాడుతూ, ఆర్యవైశ్య సంఘం ఐక్యతను మరింత బలోపేతం చేయడంతో పాటు సభ్యుల సంక్షేమం, యువత అభివృద్ధి, సామాజిక సేవా కార్యక్రమాల విస్తరణకు కృషి చేస్తానని తెలిపారు. సభ్యులందరి సహకారంతో సంఘాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గోలి వేణుగోపాల్, గుమ్మడివెల్లి శ్రీనివాస్, తిడుపునూరి రవి, రేణికుంట అరుణ్ కుమార్, ఉప్పల రాంబాబు, బచ్చు చంద్రశేఖర్, ఐత సత్యం, సిరిపురం ఆనంద్ బాబు, భోనగిరి గోవర్ధన్, తడక వెంకటేష్, అశ్వత్త నారాయణతో పాటు పలువురు ఆర్యవైశ్య సంఘ సభ్యులు పాల్గొని నూతన అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపారు. సంఘ అభివృద్ధి కోసం అందరూ సమిష్టిగా కృషి చేయాలని ఈ సందర్భంగా సభ్యులు ఆకాంక్షించారు.


## విద్యార్థి దశలోనే ప్రజాస్వామ్య పాఠాలు.. ఓటు విలువను ఆచరణలో చాటిన బ్రిలియంట్ హై స్కూల్






**హైదరాబాద్ పల్స్, జూలై 16, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి:** ప్రజాస్వామ్య వ్యవస్థకు బలమైన పునాది బాధ్యతాయుతమైన ఓటరు. అలాంటి ఓటరిని తీర్చిదిద్దే ప్రక్రియ విద్యార్థి దశలోనే ప్రారంభం కావాలనే లక్ష్యంతో మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ పట్టణంలోని బ్రిలియంట్ హై స్కూల్‌లో గురువారం నిర్వహించిన విద్యార్థి ప్రతినిధుల ఎన్నికలు ఆదర్శంగా నిలిచాయి. ఎన్నికలు కేవలం పదవుల కోసం నిర్వహించే ప్రక్రియ కాదని, నాయకత్వం, బాధ్యత, సేవాభావం, ప్రజాస్వామ్య విలువలను విద్యార్థుల్లో పెంపొందించే విద్యా కార్యక్రమమని ఈ ఎన్నికలు చాటిచెప్పాయి. పాఠశాలలో 12 విభాగాలకు మొత్తం 66 మంది అభ్యర్థులు పోటీ చేయగా, 320 మంది విద్యార్థులు తమ ఓటు హక్కును వినియోగించి ప్రజాస్వామ్యంపై తమ నమ్మకాన్ని వ్యక్తం చేశారు. ఎన్నికల సంఘం నిర్వహించే సాధారణ ఎన్నికలను పోలి ఉండే విధంగా నామినేషన్ల స్వీకరణ, ప్రచారం, పోలింగ్, రహస్య బ్యాలెట్ విధానం, ఓట్ల లెక్కింపు వంటి అన్ని ప్రక్రియలను క్రమబద్ధంగా నిర్వహించారు. ఎన్నికల నిర్వహణలో పాఠశాల ఉపాధ్యాయులు ఎన్నికల అధికారులుగా బాధ్యతలు నిర్వర్తిస్తూ ఎన్నికల నియమాలు, ఓటు హక్కు వినియోగం, ఓటరి బాధ్యత, ఎన్నికల పారదర్శకత వంటి అంశాలను విద్యార్థులకు వివరించారు. పోలింగ్ కేంద్రంలో క్రమశిక్షణ పాటించడం, వరుసలో నిలబడి ఓటు వేయడం, రహస్యంగా ఓటు నమోదు చేయడం వంటి ప్రతి అంశాన్ని విద్యార్థులు ప్రత్యక్షంగా అనుభవించారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ, ఓటు అనేది ప్రజాస్వామ్యానికి ప్రాణాధారం అని పేర్కొన్నారు. ఒక మంచి ఓటు మంచి నాయకుడిని ఎన్నుకుంటుందని, మంచి నాయకత్వం సమాజ అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. వ్యక్తిగత ప్రయోజనాలు, డబ్బు, మద్యం, ఇతర ప్రలోభాలకు లొంగకుండా ప్రజల కోసం పనిచేసే అర్హత, నిజాయితీ, సేవాభావం ఉన్న నాయకుడిని ఎన్నుకోవాలనే ఆలోచన ప్రతి ఓటరిలో ఉండాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు సమాన విలువ కలిగి ఉంటుందని, ఒక ఓటు కూడా ఫలితాలను ప్రభావితం చేసే శక్తి కలిగి ఉంటుందని విద్యార్థులకు వివరించారు. ఎన్నికలు గెలవడం మాత్రమే ముఖ్యమేమీ కాదని, ప్రజల విశ్వాసాన్ని సంపాదించడం, ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం, బాధ్యతాయుతంగా వ్యవహరించడం నిజమైన నాయకత్వ లక్షణాలని తెలిపారు. నేటి విద్యార్థులే రేపటి సర్పంచులు, ఉపసర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, మున్సిపల్ కౌన్సిలర్లు, కార్పొరేటర్లు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ప్రజా నాయకులు అయ్యే అవకాశం ఉన్నందున, చిన్నప్పటి నుంచే ప్రజాస్వామ్య స్ఫూర్తి, రాజ్యాంగ విలువలు, నాయకత్వ నైపుణ్యాలు, సామాజిక బాధ్యత, సేవా దృక్పథం పెంపొందించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. విద్య అనేది కేవలం పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా, మంచి పౌరులను తయారు చేయడమే అసలు లక్ష్యమని, పాఠశాలల్లో ఇలాంటి ఎన్నికలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, నిర్ణయ సామర్థ్యం, నాయకత్వ నైపుణ్యం, ప్రజల అభిప్రాయాన్ని గౌరవించే సంస్కారం పెరుగుతాయని తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని పుస్తకాలలో చదవడం కంటే ప్రత్యక్షంగా అనుభవించడం ద్వారా విద్యార్థులు జీవితాంతం గుర్తుంచుకునే విలువైన పాఠాన్ని నేర్చుకున్నారని, భావితరాలను బాధ్యతాయుతమైన ఓటర్లుగా, ప్రజల కోసం పనిచేసే సమర్థ నాయకులుగా తీర్చిదిద్దే దిశగా బ్రిలియంట్ హై స్కూల్ చేపట్టిన ఈ వినూత్న కార్యక్రమం ఆదర్శప్రాయంగా నిలిచిందని పలువురు విద్యావేత్తలు, తల్లిదండ్రులు అభినందించారు.

# దేశంలో భారీ ఉగ్రకుట్ర భగ్నం.. ఐదుగురు జైషే టెర్రరిస్టులు అరెస్ట్



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 17, సెంట్రల్ డెస్క్ :** దేశంలో భారీ ఉగ్రకుట్రను గుజరాత్ యాంటీ టెర్రరిజం స్క్వాడ్ భగ్నం చేసింది. పాకిస్థాన్‌కు చెందిన నిషేధిత ఉగ్రవాద సంస్థ జైషే మహమ్మద్ నెట్‌వర్క్‌తో సంబంధాలున్న ఐదుగురు అనుమానిత ఉగ్రవాదులను గుజరాత్‌లోని పటాన్ జిల్లా సిద్ధ్‌పూర్ తాలూకా ఖాదియాల్ గ్రామంలో పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు. వీరంతా గుజరాత్‌తో పాటూ దేశంలోని ఇతర ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని టైం బాంబులతో భారీ పేలుళ్లకు ప్లాన్ చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు.

**13కి చేరిన అరెస్టులు:**
అంతకు ముందు ఎనిమిది మంది జైష్ అనుమానిత ఉగ్రవాదులను గుజరాత్ ఏటీఎస్ అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. వారిని లోతుగా విచారించగా ఈ ఐదుగురి పేర్లను వారు బయటపెట్టారు. వారు ఇచ్చిన సమాచారం ఆధారంగా నిఘా పెట్టి ఈ ఐదుగురు అనుమానితుల్ని ఏటీసీ అరెస్ట్ చేసింది. అరెస్టైన వారిని బిలాల్ అబిద్ షేరా, మహ్మద్ అయూబ్ కాదివాల్ అలియాస్ మహ్మద్ ఖాదియాసన్, మహ్మద్ షఫీ ముఖీ అలియాస్ షఫీ చాపి, మహ్మద్ హసన్ కరాడియా అలియాస్ హసన్ హైదర్పురి, మహ్మద్ అయూబ్ సునసరా అలియాస్ మహ్మద్ ఖలీలుగా గుర్తించారు. దీంతో ఉగ్రకుట్ర కేసులో ఇప్పటి వరకూ అరెస్టైన వారి సంఖ్య 13కి చేరింది.

**ఐఈడీ బాంబులు తయారు చేసి.. ట్రయల్స్:**
నిందితులంతా గత ఆరు నెలలుగా ఒకరికొకరు సంప్రదింపులు జరుపుకుంటున్నట్లు అధికారులు గుర్తించారు. వీరు ఐఈడీ బాంబులను తయారు చేశారని.. వాటిని నిర్మానుష్య ప్రాంతాల్లో పలుమార్లు ట్రయల్ చేశారని అధికార వర్గాలు తెలిపాయి. ఈ ట్రయల్ రన్స్ దాదాపు ఆరు నుంచి ఏడుసార్లు జరిగినట్లు చెప్పారు. వీటిలో కొన్ని విజయవంతంగా పేలగా.. మరికొన్ని విఫలమైనట్లు సమాచారం.

**జైషే అగ్రనాయకత్వంతో టచ్..:**
ఇక అరెస్టైన ముఠాలో ముగ్గురికి జైషే అగ్రనాయకత్వంతో ప్రత్యక్ష సంబంధాలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. పాకిస్థాన్‌లోని బహావల్‌పూర్‌లో ఉన్న ఆ సంస్థ ప్రధాన కార్యాలయంతో క్రమం తప్పకుండా వారు సంప్రదింపులు జరిపినట్లు దర్యాప్తులో తేలింది. ప్రస్తుతం ఈ ఘటనపై అధికారులు లోతైన దర్యాప్తు చేపడుతున్నారు. ఇంకా అనుమానితులెవరైనా ఉన్నారా..? నిందితుల అంతర్జాతీయ నెట్‌వర్క్, వారికి అందుతున్న నిధులు, తదుపరి ప్రణాళికలపై లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.కాగా, పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా గతేడాది పాకిస్థాన్ భూభాగంలోని ఉగ్రస్థావరాలను భారత సైన్యం ధ్వంసం చేసిన విషయం తెలిసిందే. భారత్ చేపట్టిన దాడుల్లో బహావల్‌పూర్‌లోని జైషే ప్రధాన కార్యాలయానికి భారీ నష్టం వాటిల్లింది. దీంతో ఆ కార్యాలయాన్ని సదరు ఉగ్రసంస్థ తిరిగి పునర్నిర్మించుకుంటోంది.

# అరుణోదయ నాగన్న సంతాప సభను విజయవంతం చేయండి



**తొర్రూర్, హైదరాబాద్ పల్స్, జులై 17,**
హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జూలై 25న జరగనున్న కామ్రేడ్ అరుణోదయ నాగన్న సంతాప సభను జయప్రదం చెయ్యాలని తొర్రూరు మండలం అమ్మాపురం గ్రామంలో సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో సంతాప సభ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తొర్రూరు డివిజన్ కార్యదర్శి ఊడుగుల లింగన్న మాట్లాడుతూ, కామ్రేడ్ అరుణోదయ నాగన్న మరణంతో ప్రజా గొంతుక మూగవైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసి, గిరిజన, దళిత పేదరికం దరిద్రం నిర్మూలనకై మహిళలపై జరుగుతున్న దాడులను కళారూపాల ద్వారా ప్రజలకు తెలియజేస్తూ వారిని చైతన్యపరిచిన గొప్ప ప్రజా కళాకారుడని కొనియాడారు. గోదావరి పరివారక ప్రాంతంలో ప్రతిఘటన పోరాటానికి తన విశేష కృషి ఉందని, ఆ ఉద్యమాల్లో ప్రజలను ఏకం చేస్తూ కీలక పాత్ర పోషించారని తెలిపారు. గోదావరి ప్రతిఘటన పోరాట ఉద్యమంలో ఆయన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. కళాకారుడిగానే కాకుండా పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా ఎదిగి చిన్ననాటి నుండి చివరి వరకు ఉద్యమంలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొంటూ నిలబడటం ఆయన ప్రత్యేకత అని అన్నారు. ప్రజా గాయకుడు అంటే నాగన్నలాగా ఉండాలని , నాగన్న త్యాగం నేటితరం యువతకు దిక్సూచిగా, కళాకారులకు మార్గదర్శకంగా నిలుస్తుందని పేర్కొన్నారు. అందరూ భారీగా పాల్గొని సంతాప సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు చిర్రా యకన్న, నక్క యాకన్న, దొనకే ఎల్లయ్య, రాములు, చంద్రయ్య, యకమ్మరాజయ్య, భూలక్ష్మి, చంద్రయ్య, సోమయ్య, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# మైనర్ బాలికపై ముగ్గురు ఆటో డ్రైవర్ ల ఘాతుకం.. పోక్సో కేసు నమోదు!

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 17, తెలంగాణ డెస్క్ :**
మన సమాజంలో పోక్సో వంటి కట్టుదిట్టమైన చట్టాలు ఉన్నప్పటికీ బాలికల పైన జరుగుతున్న లైంగిక దాడులు మాత్రం ఆగటం లేదు. ప్రేమ పేరుతో బాలికలకు వలవేసి వారి పైన లైంగిక దాడులకు పాల్పడుతున్న వారు కొందరైతే, బెదిరింపులకు గురి చేసి బాలికల పైన లైంగిక దాడి చేస్తున్న వారు మరికొందరు. చాక్లెట్లు ఇస్తామని చెప్పి మభ్యపెట్టి చిన్నారులను తీసుకువెళ్లి వాళ్ళ బంగారు భవిష్యత్తును చిద్రం చేస్తున్న వారు ఎందరో..

**మైనర్ బాలికపై ముగ్గురు ఆటో డ్రైవర్ ల దారుణం**
పోక్సో వంటి కఠినమైన చట్టాలు ఉన్నప్పటికీ ఎలాంటి భయం లేకుండా బాలికలపైన లైంగిక దాడులు నిత్యకృత్యంగా మారాయి. తాజాగా ఓ మైనర్ బాలికను ప్రేమిస్తున్నానని చెప్పి ఒక ఆటో డ్రైవర్, బాలిక తాలూకా వీడియోలు తమ దగ్గర ఉన్నాయని బెదిరించి మరో ఇద్దరు ఆటో డ్రైవర్లు అత్యాచారానికి పాల్పడిన ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో చోటుచేసుకుంది.

**ప్రేమిస్తున్నానని బాలికను మోసం చేసిన ఆటో డ్రైవర్**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండల పరిధిలోని ఒక గ్రామానికి చెందిన మైనర్ బాలికను అదే గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ మార్తి రామకృష్ణ అనే వ్యక్తి ప్రేమిస్తున్నానని నమ్మించాడు. పెళ్లి చేసుకోవడానికి మా స్నేహితుడి సలహా తీసుకుందాం అంటూ ఈనెల మూడో తేదీన తన ఇద్దరు స్నేహితులైన అదే గ్రామానికి చెందిన జాలై నవీన్, గణేష్ సహాయంతో ఆటోలో వెళ్లారు.

**ప్రేమ పేరుతో బెదిరించి లైంగిక దాడి, వీడియోలు ఉన్నాయని మరో ఇద్దరు**
పాత ఆర్టీసీ బస్ డిపో సమీపంలో అద్దెకు ఉంటున్న తన బంధువు బెటాలియన్ కానిస్టేబుల్ వెంకటేష్ గదికి తీసుకువెళ్లారు. తనతో వచ్చిన స్నేహితులను పంపించేసి రామకృష్ణ బాలికపై బలవంతంగా లైంగిక దాడి చేశాడు. అక్కడినుండి ఇంటికి పంపించేసాడు. ఆ తర్వాత ఈ విషయాన్ని వేరే ఆటో డ్రైవర్లు విజేందర్, బడేటి మహేష్ కు చెప్పాడు. ఇదే అదునుగా వారు తమ వద్ద వీడియోలు ఉన్నాయని ఆ బాలికను బెదిరించటం మొదలుపెట్టారు.

**వేరువేరుగా ఆటోలలో తిప్పుతూ బాలికపై ఆటో డ్రైవర్ ల పైశాచికం**
తాము చెప్పినట్టు వినాలని లేదంటే, ఆ వీడియోలు, ఫోటోలు బయటకు ఇస్తామని, వేరువేరుగా బాలిక పైన అత్యాచారానికి ఒడిగట్టారు. ఎవరికీ



తెలియకుండా మేము చెప్పిన ప్రదేశానికి రావాలని చెప్పి ఈనెల 4వ తేదీన విజేందర్, 5వ తేదీన బడేటి మహేష్ ఆటోలలో నిర్మానుష్య ప్రాంతాలలో తిప్పుతూ బాలిక పైన లైంగిక దాడి చేశారు. అయితే అవి అక్కడికి ఆగకపోవడంతో మళ్ళీ మళ్ళీ రావాలని బెదిరింపులకు గురి చేస్తున్న క్రమంలో బాలిక జరిగిన విషయాన్ని 11వ తేదీన తల్లికి చెప్పింది.

**పోక్సో కేసు నమోదు .. నిందితులు అరెస్ట్**
దీంతో వారు పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు పోక్సో కేసు నమోదు చేసి రామకృష్ణ, విజేందర్, మహేష్, నవీన్ లను అరెస్ట్ చేశారు. వీరికి సహకరించి ఇంటి రూమ్ ఇచ్చిన కానిస్టేబుల్స్ వెంకటేష్, గణేష్ లు ప్రస్తుతం పరారీలో ఉన్నారు.

# రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలం..

**ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో నిర్లక్ష్యం....**
**బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సబ్యులు రచ్చ శ్రీనివాస్**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 17, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** తెలంగాణలో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సబ్యులు రచ్చ శ్రీనివాస్ ఆరోపించారు. శుక్రవారం రోజు ఆలేరు పట్టణ కార్యాలయంలో ఉపాధ్యక్షుడు బోడపట్ల రాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో రచ్చ శ్రీనివాస్ మాట్లాడుతూ...ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలు, రైతులకు సంబంధించిన హామీలు, నిరుద్యోగ యువతకు ఇచ్చిన భరోసా, మహిళలకు సంబంధించిన పథకాల అమలులో ప్రభుత్వం స్పష్టత లేకుండా వ్యవహరిస్తోందని అన్నారు. రైతుల సమస్యలు, ధాన్యం కొనుగోలు, సాగునీటి అంశాలు, గ్రామీణాభివృద్ధి, రోడ్లు, విద్యుత్, వైద్య రంగాల్లో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం రాజకీయ ప్రచారానికే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. యువతకు ఉద్యోగాలు, రైతులకు గిట్టుబాటు ధర, పేదలకు సంక్షేమ పథకాలు అందించడంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజల ఆశలను నెరవేర్చడంలో విఫలమైన ప్రభుత్వంపై బీజేపీ ప్రజల తరపున నిరంతరం పోరాటం చేస్తుందని రచ్చ శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి కమిటీకారీ కృష్ణ, జిల్లా కౌన్సిల్ మెంబర్ వడ్డమాని నరేందర్, జిల్లా కార్యవర్గ సభ్యుడు కళ్లెం రాజు గౌడ్, ఆలేరు



బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి ఎలగల వెంకటేష్, మాజీ పట్టణ అధ్యక్షుడు బడుగు జహంగీర్, శక్తి కేంద్రం ఇన్చార్జి పత్తి రాములు, రామోజీ హరికృష్ణ , పట్టణ కార్యదర్శి పాసికంటి శ్రీనివాస్, జిల్లా బీజేవైఎం యువ మోర్చా నాయకుడు కంతుల శంకర్, పట్టణ కిసాన్ మోర్చా అధ్యక్షుడు పూల హనుమంత్, బూత్ అధ్యక్షులు గుర్రం నరసింహులు, బందేలా విష్ణు, రచ్చ రాము తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ నోట్ల తయారీకి కీలక అడుగు. చైనా, పాకిస్తాన్‌లకు నో ఎంట్రీ

## పేపర్ కరెన్సీకి చెల్లు.. వచ్చే ఏడాది నుంచే ప్లాస్టిక్ నోట్లు!

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 17, సెంట్రల్ డెస్క్ :**
భారతీయ కరెన్సీ రంగంలో సరికొత్త విప్లవానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శ్రీకారం చుట్టబోతోంది. మార్కెట్లోకి త్వరలోనే అత్యంత మన్నికైన, అత్యాధునిక 'పాలిమర్ నోట్లు' రంగప్రవేశం చేయనున్నాయి. సాంప్రదాయ కాగితపు నోట్ల స్థానంలో ఈ కొత్త తరహా ప్లాస్టిక్ కరెన్సీని ప్రయోగాత్మకంగా అందుబాటులోకి తెచ్చేందుకు కేంద్ర బ్యాంక్ శరవేగంగా సన్నాహాలు చేస్తోంది. ఈ క్రమంలోనే 2027 నాటికి ఈ సరికొత్త నోట్లను పూర్తి స్థాయిలో దేశవ్యాప్తంగా సామాన్యుడి వినియోగంలోకి తీసుకురావాలన్నది ఆర్‌బీఐ ప్రధాన ఆలోచనగా ఉందని జాతీయ మీడియా సంస్థ 'ఎన్డీటీవీ ప్రాఫిట్' తన తాజా కథనంలో ప్రత్యేకంగా పేర్కొంది. ఈ భారీ ప్రాజెక్టులో భాగంగా ఆర్‌బీఐ తొలి దశలో పైలట్ ప్రాజెక్ట్ రూపంలో తక్కువ ముఖ విలువ కలిగిన రూ. 10 మరియు రూ. 20 నోట్లను మార్కెట్లోకి విడుదల చేయనుంది. ఈ ప్రయోగాత్మక చలామణీ ద్వారా ప్రజల నుంచి వచ్చే ఫీడ్‌బ్యాక్, క్షేత్రస్థాయి సవాళ్లు మరియు సాధకబాధకాలను సమగ్రంగా పరిశీలించి, అవసరమైన మార్పులతో 2027 నాటికి




పూర్తి స్థాయి ముద్రణను ప్రారంభించాలని అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. అయితే పాలిమర్ నోట్లు మార్కెట్లోకి వచ్చినప్పటికీ, ప్రస్తుతం చలామణీలో ఉన్న పాత పేపర్ కరెన్సీ ఎప్పటిలాగే చెల్లుబాటు అవుతుందని, ఎలాంటి ఆందోళన అవసరం లేదని, దశలవారీగా మాత్రమే పాత నోట్ల స్థానాన్ని ఈ పాలిమర్ నోట్లు భర్తీ చేస్తాయని స్పష్టమవుతోంది.ఈ వినూత్న పాలిమర్ కరెన్సీ నోట్ల ప్రతిపాదనను పరిశీలిస్తున్నట్లు ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా ఇటీవల అధికారికంగా వెల్లడించడం ఈ ప్రాజెక్టు ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ సరికొత్త కరెన్సీ నోట్లను ముద్రించడానికి ఉపయోగించే అత్యంత ప్రత్యేకమైన పదార్థమైన 'పాలిమర్ సబ్‌స్ట్రేట్ షీట్ల' తయారీకి ఆర్‌బీఐ నోట్ల ముద్రణా విభాగం ఇప్పటికే టెండర్లను కూడా జారీ చేసింది. ఆయా అంతర్జాతీయ సరఫరాదారులు ఆగస్టు 18 నాటికి తమ బిడ్లను దాఖలు చేయాలని ఆర్‌బీఐ సూచించడంతో ఈ సరికొత్త కరెన్సీ రాకపై వస్తున్న వాదనలకు మరింత బలం చేకూరినట్లయింది. దేశంలో రోజురోజుకూ పెరిగిపోతున్న నకిలీ నోట్ల ముప్పును పూర్తిగా అరికట్టడం, అలాగే చలామణీలో ఉండే కరెన్సీ నోట్ల మన్నికను పెంచడమే ఈ పాలిమర్ నోట్ల వెనుక ఉన్న ముఖ్య ఉద్దేశం. ఈ ప్లాస్టిక్ నోట్లు పూర్తిగా తడిని తట్టుకోగలవు, పొరపాటున నీళ్లలో నానినా పాడవవు. అంతేకాకుండా, ఇవి సాధారణ కాగితంలా అంత సులభంగా చిరిగిపోవు, మురికిగా మారి నల్లబడటం వంటి సమస్యలు అస్సలు ఉండవు. ఫలితంగా ప్రభుత్వానికి ఏటా కొత్త నోట్ల ముద్రణ కోసం అయ్యే వేల కోట్ల రూపాయల ప్రజాధనం ఆదా అవ్వడమే కాకుండా, నకిలీ నోట్లను తయారు చేయడం అసాధ్యంగా మారుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

# వృక్షాలకు రక్షణ ఏది... చెట్లను నరుకుతున్న పట్టించుకోని అటవీ శాఖ అధికారులు.!

## చెట్లను నరుకుతూ లక్షలు సంపాదిస్తున్న స్వార్థ పరులు



**తొర్రూర్, హైదరాబాద్ పల్స్, జులై 17 :**
తొర్రూర్ డివిజన్ లోని దంతాలపల్లి తొర్రూర్ పెద్ద వంగర నరసింహుల పేట మండలాలలో రోజు కొంతమంది స్వార్థపరులు కొన్ని సంవత్సరాలు సజీవంగా ఉన్నటువంటి వృక్షాలను నరికి వేయడంతో వృక్షాలకు రక్షణ కరువైంది ప్రభుత్వం వృక్షో రక్షిత రక్షితః అంటూ వృక్షాలను కాపాడడం కోసం వేల రూపాయలు ఖర్చు పెడుతుంటే కొంతమంది స్వార్థపరులకు అటవీ శాఖ అధికారులు వెన్నుదండగా ఉండడం వల్ల చాటుమాటున వృక్షాలను నరికి వేస్తున్నారు దీనివల్ల పర్యావరణం దెబ్బతినడంతో పాటు జీవప్రాణులపై తీవ్ర ప్రభావం చూపుతుంది. కాలుష్య సమస్యలతో అనేక మంత్రి ఆసుపత్రి పాలవుతున్నారు. పెద్ద వంగర తోరూర్ దంతాలపల్లి నరసింహ పేట మండలాలలో రోజు పదుల సంఖ్యలో ట్రాక్టర్ల నిండా వేప, చింత, మద్ది,తుమ్మ, మామిడి చెట్లను నరుకుతూ సూర్యాపేట జిల్లా మద్దిరాల తరిత ప్రాంతాలలోని ఇటుక బట్టీలకు బొగ్గుబట్టీలకు అమ్ముతు లాభాలు గడిస్తున్నారు. ఈ నాలుగు మండలాల నుండి విచ్చలవిడిగా కలప వ్యాపారం చేస్తూ లక్షల రూపాయలు జోబులు నింపుకుంటున్నారు. చెట్లను నరికితే కాపాడాల్సిన అటవీ శాఖ అధికారులు వారి నుండి మామూలు తీసుకుంటూ వదిలేస్తున్నారని ప్రజలు మాట్లాడుకుంటున్నారు. ఇలానే చెట్లను నరికితే రాబోయే రోజులలో మనిషి పీల్చుకోవడానికి గాలి కూడా ఉండదని పర్యావరణ ప్రేమికులు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా అడవి శాఖ అధికారులు ఈ నాలుగు మండలాలపై నిఘా ఏర్పాటు చేసి చెట్లను నరికే వారిపై వాల్టా చట్టం కింద కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.



# యాదగిరిగుట్టలో బిజెపి ఊహకు అందనంత విధంగా విస్తరిస్తుంది...

**వర్గాల కుమ్ములాట లాగా కాంగ్రెస్ పార్టీ తయారయింది...**

**రాష్ట్రంలో ప్రతిపక్ష పాత్ర కూడా కాంగ్రెస్ పార్టీ పోషిస్తుంది...**

**రైతులను కోసి రక్తాన్ని పంట పొలాల్లో చల్లాలి అనే దౌర్భాగ్యమైన సీఎం మన రేవంత్ రెడ్డి మాత్రమే...**

**రాష్ట్రంలో ఇంత దరిద్రమైన పాలన ప్రజలు ఎప్పుడూ చూడలేదు...**

**బిజెపి జిల్లా మాజీ అధ్యక్షులు పాశం భాస్కర్**





హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 17, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :
యాదగిరిగుట్ట పట్టణంలో పట్టణ బిజెపి కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్ అధ్యక్షతన పట్టణ కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా మాజీ అధ్యక్షులు పాశం భాస్కర్ హాజరైయరు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి సుమారూ 3 ఏళ్లు అవుతున్న ప్రజల బాధలను పట్టించుకోకుండా ఇచ్చిన హామీలను మర్చిపోయి వర్గాల కుమ్ములాట లాగా కాంగ్రెస్ పార్టీ తయారయింది. ప్రతిపక్ష పాత్ర కూడా కాంగ్రెస్ పార్టీ పోషిస్తుంది రాష్ట్రంలో ఇంత దరిద్రమైన పాలన ప్రజలు ఎప్పుడూ చూడలేదు. రైతుల హరిగోస పడుతున్న కూడా వారిని పట్టించుకోకుండా రైతులను కోసి రక్తాన్ని పంట పొలాల్లో చల్లాలి అనే దౌర్భాగ్యమైన సీఎం మన రేవంత్ రెడ్డి మాత్రమే! రైతులకు ప్రోత్సాహాలు ఇచ్చేది పక్కనపెట్టి వాళ్లను మానసికంగా కూడా ఇబ్బంది పెడుతున్నట్టు స్పష్టంగా కనిపిస్తా ఉంది అటు యాదగిరిగుట్ట దేవస్థానం సంబంధించినటువంటి ట్రస్ట్ బోర్డ్ లో కూడా స్థానికులకు తీవ్ర అన్యాయం జరిగింది. అది ట్రస్ట్ బోర్డ్ లాగా లేదు ఇండస్ట్రియల్ బోర్డు లాగా ఉందని ఎద్దేవా చేశారు. మరి ఇప్పుడు ఉన్నటువంటి చైర్మన్ సత్యనారాయణ రెడ్డి మరియు బోర్డు సభ్యులు ఇక్కడ ఉంటారా...?? చూట్టం చూపుగా వచ్చి పోయే బోర్డు మాకు ఎందుకు అని అన్నారు. నిత్యం ఇక్కడ ఉండి భక్తులను పర్యవేక్షించేటువంటి చైర్మన్ని కాకుండా కేవలం ఒక ఇండస్ట్రియల్ ఓనర్ ని తీసుకొచ్చి ఈరోజు చైర్మన్ చేయడం విడ్డూరంగా ఉంది రేవంత్ రెడ్డికి దేవస్థానం మీద అభివృద్ధి చేయాలని చిత్తశుద్ధి ఉంటే పాత బిల్లులను చెల్లించి భక్తులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని అలాగే యాదగిరిగుట్ట పట్టణంలో బిజెపి ఊహకు అందనంత విధంగా చాపకింద నీరులా విస్తరిస్తుందని అన్నారు. అధికార పార్టీకి ధీటుగా ఈరోజు భారతీయ జనతా పార్టీ ఇక్కడ పనిచేస్తుంది రాబోయే కాలంలో మరింత కసిగా పని చేసి పార్టీ అభివృద్ధికి తోడ్పడాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ ఆకుల చంద్రమౌళి, జిల్లా కార్యవర్గ సభ్యులు భువనగిరి శ్యాంసుందర్, అశోక్, మల్లేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి నరేష్, పలుగుల సురేష్, పట్టణ ఉపాధ్యక్షులు ఆలేటి కర్ణ, మిర్యాల కృష్ణ, జాగిని నవీన్ చిత్తర్ల కృష్ణ, సీనియర్ నాయకులు లంకలపల్లి శ్రీనివాస్, బోడ సురేష్, ఆరుట్ల స్వాతి, మంజుల, పట్టణ కార్యదర్శి ఆవుల సత్యం, దొమ్మట ప్రభాకర్, బోడ బుచ్చిబాబు, సుధగాని శివ, వాల్మీకి అజయ్, మెరుగు వెంకటేష్, వినోద్, నరేష్, రమేష్, శ్రీకర్, దేవేందర్, వంశీ, శ్రీశైలం, నవీన్, ప్రవీణ్, శ్రీకాంత్, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# "శ్రీకృష్ణుడు ముస్లిం.. నమాజ్ చేసేవాడు": నాలుక కోస్తే రూ.10 లక్షల బహుమతి!

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 17, ఉత్తరప్రదేశ్:**
శ్రీకృష్ణుడు రోజుకు ఐదు సార్లు నమాజ్ చేస్తాడని అన్నందుకు ఉత్తరప్రదేశ్‌లోని లక్నోలో ఓ ముస్లిం మత గురువుపై ఎఫ్ఐఆర్ నమోదైంది. ఇదిలా ఉండగా.. ఆ మత గురువు నాలుకను కోసేసిన వారికి రూ.10 లక్షల బహుమతిని ఓ హిందూ మత గురువు ప్రకటించడం గమనార్హం. జార్ఖండ్‌లో జరిగిన ఓ సభలో మౌలానా జర్జిస్ అన్సారీ ఓ వివాదాస్పద ప్రకటన చేశారు. సోషల్ మీడియా పేజీ ప్రకారం.. ఈ వీడియో పాతది కానీ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. శ్రీకృష్ణులు ముస్లిం అని, రోజుకు 5 సార్లు నమాజ్ చేసేవాడని అన్సారీ చేసిన కామెంట్ ఉద్రిక్తతలను రేకెత్తించింది. తన కామెంట్లకు మద్దతుగా ఆయన భగవద్గీతలోని ఆరో అధ్యాయం, పదో శ్లోకాన్ని ఉదహరించారు. ఆయన ఆ శ్లోకాన్ని పఠించి, హిందూ గ్రంథాలలో కూడా ముస్లిం బోధనలు ఉన్నాయని పేర్కొంటూ తనదైన వ్యాఖ్యానం ఇచ్చారు. ఆ శ్లోకంలో అలాంటి వాదన ఏదీ లేదని పండితులు, విమర్శకులు ఎత్తిచూపుతూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇంతటి అసంబద్ధమైన వాదన చేసి మత మనోభావాలను దెబ్బతీశారని హిందూ సంస్థలు అన్సారీపై విమర్శలు గుప్పించాయి. దీనిపై లక్నోలో ఫిర్యాదు నమోదు కాగా.. విద్వేషాలను రెచ్చగొట్టడం, మత మనోభావాలను దెబ్బతీయడం వంటి ఆరోపణలపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. దర్యాప్తు అనంతరం లభించే ఆధారాల మేరకు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు వెల్లడించారు. హిందూ గ్రంథాలను వక్రీకరించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆ మత గురువును హిందూ సంస్థలు తీవ్రంగా ఖండించాయి.



**అన్సారీ నాలుక కోసిన వారికి రూ.10 లక్షల బహుమతి**
అయోధ్యలో మీడియాతో మాట్లాడుతూ మహామండలేశ్వర్ విష్ణుదాస్.. అన్సారీ చేసిన కామెంట్లపై తీవ్రంగా విమర్శించారు. అన్సారీ శ్రీకృష్ణుడిని అవమానించారని.. అతనికి సంస్కృతంపై అవగాహన లేదని.. మతపరమైన మనోభావాలను రెచ్చగొట్టడానికి భగవద్గీతలోని శ్లోకాలను ఉద్దేశపూర్వకంగా వక్రీకరించారని ఆయన అన్నారు. ఆ మౌలానా నాలుకను కోసివేసిన వారికి ఆయన రూ.10 లక్షల బహుమతిని ప్రకటించారు. ఈ బహుమతి ప్రకటన నేరపూరిత బెదిరింపు లేదా రెచ్చగొట్టడం కిందకు వస్తుందా అనే విషయాన్ని పోలీసులు పరిశీలిస్తున్నారు. అన్సారీ గతంలో కూడా వివాదాస్పద మత, సామాజిక ప్రకటనలు చేశారు

# భారత్ నిర్మించిన చాబహార్ పోర్టుపై
# అమెరికా వైమానిక దాడి: ఇరాన్ ప్రతీకారం!

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 17 :**
అమెరికా, ఇరాన్ దేశాల మధ్య ఉద్రిక్తతలు తీవ్రమవుతున్నాయి. ఇప్పట్లో ఈ యుద్ధం ముగిసే సూచనలు కనిపించడం లేదు. ఇరు దేశాలు క్షిపణులు, డ్రోన్లతో పరస్పరం దాడులు చేసుకుంటున్నాయి. ఈ క్రమంలో అమెరికా సైన్యం ఇరాన్ లోని చాబహార్ ఓడరేవుపై వైమానిక దాడి చేసింది. ఇరాన్ సైనిక సామర్థ్యాలను బలహీనపరచడమే ఈ చర్య లక్ష్యమని అమెరికా పేర్కొంటోంది. మరోవైపు ఇరాన్ దీనిని ఓ తీవ్రమైన దాడిగా అభివర్ణించింది. తమ మౌలిక సదుపాయాలను మళ్లీ లక్ష్యంగా చేసుకుంటే.. పశ్చిమాసియా వ్యాప్తంగా ఉన్న అమెరికా స్థావరాలు, మౌలిక సదుపాయాలపై ప్రతీకారం తీర్చుకుంటామని స్పష్టంగా హెచ్చరించింది. ఇరాన్‌లోని మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకొన అమెరికా ఆరో రోజు వైమానిక దాడులు జరిపింది. ఈ దాడులలో ఒమన్ గల్ఫ్‌లోని చాబహార్ ఓడరేవును కూడా లక్ష్యంగా చేసుకున్నారు. చాబహార్ ఓడరేవులోని ఓ నిఘా టవర్ కూలిపోయింది. అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్, టవర్ కూలిపోతున్నట్లు చూపిస్తున్న ఓ ఫోటోను సోషల్ మీడియాలో పంచుకున్నారు. ఆర్థిక పరంగా ఇరాన్‌కు చాబహార్ ఓడరేవు ఓ ముఖ్యమైన ఓడరేవు. ఇది ఆఫ్ఘనిస్తాన్‌కు ఓ కీలకమైన వాణిజ్య మార్గంగా కూడా పరిగణించబడుతుంది. దీని అభివృద్ధిలో భారత్ కూడా కీలక పాత్ర పోషించింది. ఓడరేవుపై ఇది మూడో దాడి అని ఇరాన్ మీడియా నివేదించింది. అయితే స్థానిక అధికారులు వెంటనే వివరాలను వెల్లడించలేదు. ఇరాన్ ప్రభుత్వ మీడియా ప్రకారం.. రాత్రిపూట జరిగిన ఈ దాడుల్లో కనీసం 8 మంది మరణించగా.. మరో 20 మంది గాయపడ్డారు. ఈలోగా ఇరాన్ సైనిక సామర్థ్యాలను మరింత బలహీనపరిచేందుకే ఈ చర్య తీసుకున్నట్లు యూఎస్ సెంట్రల్ కమాండ్ పేర్కొంది. ఈ దాడుల వల్ల దేశంలోని అనేక ప్రాంతాల్లోని మౌలిక సదుపాయాలు కూడా దెబ్బతిన్నాయని సమాచారం. ఇరాన్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ ప్రకారం.. జూన్ 22 నుంచి కొనసాగుతున్న ఈ ఘర్షణలో 38 మంది మరణించగా, 400 మందికి పైగా గాయపడ్డారు.



**ఇరాన్ స్ట్రాంగ్ వార్నింగ్:**
ఈ దాడులకు ఇరాన్ తీవ్రంగా ప్రతిస్పందించింది. ఇరాన్ మౌలిక సదుపాయాలు దెబ్బతింటే పశ్చిమాసియా వ్యాప్తంగా ఉన్న అమెరికా మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకుంటామని ఇరాన్ సీనియర్ అధికార ప్రతినిధి బ్రిగేడియర్ జనరల్ అబోల్ఫజల్ షెకర్చి అన్నారు. ఈ ప్రాంతంలో అమెరికా, ఇజ్రాయెల్‌లకు ఉనికిలో ఉండే హక్కు లేదని ఆయన పేర్కొన్నారు. హార్ముజ్ జలసంధి భద్రత ఇరాన్ నియంత్రణలో ఉందని, ఈ ప్రాంతంలో అస్థిరతకు అమెరికా సైనిక ఉనికియే ప్రధాన కారణమని ఆయన ఆరోపించారు. ఈ ప్రాంత భద్రత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడబోమని పేర్కొంటూ, ఇరాన్ ఈ ప్రాంతంలోని ఇతర దేశాల సహకారానికి కూడా విజ్ఞప్తి చేసింది.

**ప్రతీకారం తీర్చుకున్న ఇరాన్:**
మరోవైపు ఒమన్‌లోని రెండు అమెరికా రాడార్ స్థావరాలను ధ్వంసం చేసినట్లు ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ ప్రకటించింది. మూడు ఇరాన్ క్షిపణులను కూల్చివేసినట్లు జోర్డాన్ పేర్కొంది. ఇంకోవైపు కువైట్‌లోని అమెరికా సైనిక మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకున్నట్లు ఇరాన్ తెలిపింది.

# ఘనంగా అబ్రహం మాదిగ కూతురు ఏంజెల్ జన్మదిన వేడుకలు









**హైదరాబాద్ పల్స్ న్యూస్ జులై 17, జహీరాబాద్ :**
జహీరాబాద్ పట్టణ కేంద్రంలో ఎమ్మార్పిఎస్, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు అబ్రహం మాదిగ కూతురు ఏంజెల్ ఏమిమా మొదటి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఫ్రెండ్స్ ఫంక్షన్ హాల్ జరిగిన ఈ జన్మదిన వేడుకలలో ప్రముఖ నాయకులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కార్యక్రమం లో పాల్గొన్న వారిలో ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ, తెలంగాణ రాష్ట్ర తొలి ఉపముఖ్యమంత్రి డా. తాటికొండ రాజయ్య, ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు, మాజీమంత్రి డాక్టర్ ఎ. చంద్రశేఖర్,ఎస్సి కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఏర్పుల నరోత్తం, ప్రముఖ ప్రజాకవి డప్పోల్ల రమేష్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు డా. గోవింద నరేష్ మాదిగ తో పాటు ఎమ్మార్పీఎస్, ఎంఈఎఫ్, ఎమ్మెస్సెఫ్, ఎమ్మెస్పీ, ఎం జే ఎఫ్,జిల్లా బాధ్యులు మరియు పలువురు సర్పంచులు, మాజీ జడ్పిటిసిలు, ఎంపిటిసిలు, తదితరులు పెద్ద సంఖ్యలో హాజరై చిన్నారి ఏంజిల్ ఏమిమాను ఆశీర్వాదించారు . తన ఆహ్వానాన్ని మన్నించి తమ అమూల్యమైన సమయాన్ని కేటాయించి తన కూతురు ఏంజెల్ ఏమిమా జన్మ దిన వేడుకలలో పాల్గొన్న పెద్దలు, నాయకులు, బందు మిత్రులు శ్రేయోభిలాషులు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు.

# పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ విడుదలకై పి డి ఎస్ యు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ ధర్నా

**పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్**





**హైదరాబాద్ పల్స్ న్యూస్, జులై 17,జహీరాబాద్**
ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి డి ఎస్ యు ఆధ్వర్యంలో పెండింగ్లో ఉన్న10.500 కోట్ల రూపాయలు తక్షణమే విడుదల చేయాలని 23 వేల ప్రభుత్వ స్కూల్లో మూసివేత నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని స్థానిక ఆశ్చర్య డిగ్రీ కాలేజ్ నుండి దాదాపుగా 4000 మంది విద్యార్థులతో ఆర్డిఓ ఆఫీస్ వరకు భారీ ఎత్తున ర్యాలీ అనంతరం ధర్నా నిర్వహించి ఆర్డిఓ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది అనంతరం పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి ఎస్ శ్రీకాంత్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యార్థులకు పెద్దపీట వేస్తామని చెప్పి విద్యను అభివృద్ధిలోకి ఇస్తామని చెప్పి పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఈ ముఖ్యమంత్రి విద్యను పూర్తిగా దూరం చేయాలన్న ఆలోచనలు పరిపాలన కొనసాగిస్తున్నారు అంతేకాకుండా పెండింగ్లో ఉన్న10.500 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్లో రాక విద్యార్థులు ప్రధానంగా ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటీ విద్యార్థులు విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉంది పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులే స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ ఆధారపడి చదువుతారు వారిని విద్యకు దూరం చేయాలని చూడడం దుర్మార్గం ఏదైతే పాత పద్ధతిలో విద్యార్థులకు డబ్బులు ఇచ్చారు అదేవిధంగా కొనసాగించాలని అంతేకాకుండా రాష్ట్రంలో 23 వేల ప్రభుత్వ పాఠశాల మూసివేస్తే ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న విద్యార్థులు విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉంది కనుక ప్రభుత్వ పాఠశాల మూషివేతను నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని సబ్జెక్టు సరిపడే టీచర్ను స్కావెంజర్ను భర్తీ చేయకుండా ఉన్న పాఠశాలలోనే ఎత్తివేస్తామనడం సిగ్గుచేటు ఇప్పటికైనా ప్రభుత్వ పాఠశాలలో కల్పించి విద్యార్థులకు తగిన రీతిలో ఏర్పాటు చేయాలని అన్నారు లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలకు సంసిద్ధమవుతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి ఇస్మాయిల్ .అనిల్. డివిజన్ కార్యదర్శి. గోపాల్ నాయకులు అనిరుద్. క్రాంతి కుమార్, పౌల్రాజ్. సంజన సునీల్, కరణ్, మిరాజ్ మల్లేష్, పవన్, ఈశ్వర్, వరలక్ష్మి, శిరీష, మహా శ్రీ, , తదితరులు పాల్గొన్నారు.

Edited, Published and Owned by Konadoddi Naveen Kumar and Printed at Srinith Publications Falcon Printing Press #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. And Published from #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. Editor's Konadoddi Naveen Kumar, Dr.Tadhkal Rahul Kumar Reg. No.TEL-TEL/2023/12249. Email.HyderabadPulse23@gmail.com, Web:www.HyderabadPulse.com, Cell: +91-94406 53413, +91-9989834020.